జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 09 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 32 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము, వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడింది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది.

మిగతా1 2లో..

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

దరఖాస్తు చేసుకున్న వివిధ తయారీ కంపెనీలు

హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల

మిగతా 2లో..

# ఐదుగురు దోషులకు ఉరిశిక్ష

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

- బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు
- ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు
- అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్ధించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును

మిగతా 2లో..



### పేలుళ్ల కేసులో ఎన్ఐఎ ప్రత్యేక కృషి

- తీర్పును స్వాగతించిన ప్రత్యేక లాయర్
- దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు దోషులకు ఉరి
- ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కిషన్ రెడ్డి
- జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా?
- హైకోర్టు తీర్పును స్వాగతించిన రాజాసింగ్

హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): హైకోర్టు తీర్పుపై ఎన్ఐఏ స్పెషల్ పీపీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ కేసులో ఐదు మంది నిందితులను దోషులుగా గుర్తిస్తూ ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష విధించిందని తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్ధించిందన్నారు. కేసులో 150 మంది సాక్షులను న్యాయస్థానంలో స్టేట్‌మెంట్లు- ఇప్పించామని.. ఇందులో -టెక్నికల్ ఎవిడెన్స్ , సాక్షుల స్టేట్‌మంట్‌లను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీంతో ఐదు మందికి ఎన్ఐఏ కోర్ట్ ఉరిశిక్ష ఖరారు చేసిందన్నారు. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల ఘటనలో దాదాపు 17 మంది మృతి చెందగా.. 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ కేసుపై సుదీర్ఘంగా విచారణ జరిపిన ఎన్ఐఏ... 2016లో ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధించింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ ఐదుగురిని దోషులుగా గుర్తిస్తూ ఉరిశిక్ష విధించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పుపై నిందితులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయడానికి

మిగతా 2లో..

# యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ

- 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాల పాటు- నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకం

### జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు

### మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

### పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు

### కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం

అహ్మదాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా

మిగతా 12లో..

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

- స్లాట్ రిజిస్టరేషన్‌తో త్వరగా రిజిస్ట్రేషన్లు
- 2 కార్యాలయాల్లో ఏప్రిల్ 10 నుంచి అమలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించనున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు స!గషసశషు.ష!శగశశ.గు. వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి

మిగతా 12లో..

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

బిల్లులు తొక్కిపెట్టడం పట్ల తీవ్ర అసహనం
బిల్లులన్నీ ఆమోదం పొందినట్లుగా ప్రకటన
తమిళనాడు ప్రభుత్వానికి పెద్ద ఊరట

న్యూఢిల్లీ,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే

మిగతా 12లో..

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బీఆర్ఎస్

- టీడీపీ తరవాత తమదే సీనియర్ పార్టీ
- ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు
- ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
- సెంట్రల్ వర్సిటీ భూములపై విద్యార్థులే పోరాడారు
- కేసీఆర్‌పై కేసులు పెటాలన్న ఆలోచనలో ప్రభుత్వం!
- రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వం
- బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి
- రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు- సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను.. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి. ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు- కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి

మిగతా 2లో..

# దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల వివక్ష

- బీసీలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం
- పూలే విగ్రహ ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రకటన చేయాలి
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ

మిగతా 2లో..

## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

రైతుల ఖాతాల నుంచి కోటిన్నర కాజేసిన ఉద్యోగి
పోలీసులకు ఫిర్యాదుతో ఉద్యోగి సస్పెన్షన్

అచ్చంపేట,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## అప్పులతో ఎంతకామీ పాలన !

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకోవడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుంటున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగమించేవి. కనీస మౌలిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

## పేలుళ్ల కేసులో ఎన్ఐఎ ప్రత్యేక కృషి

మొదటిపేజీ తరువాయి..

90 రోజులు ఉంటుందని.. ఈ 90 రోజుల్లో అప్పీల్‌కు వెళ్లక పోతే డెత్ సెంటెన్స్‌ను అమలు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ పాకిస్థాన్‌లో తలదాచు కున్నాడని తెలిపారు. శత్రుదేశం పాకిస్థాన్‌లో ఉండడం వలన రియాజ్ భత్కల్‌ను పట్టుకోవడం కష్టం అవుతోందన్నారు. ఎన్ఐఏ సమర్థవంతంగా విచారణ చేసి ఆధారాలు న్యాయస్థానం ముందు పెట్టామన్నారు. నిందితులు దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కంటే ముందే హయత్ నగర్‌లో ట్రయల్ బ్లాస్ట్ చేశారని తెలిపారు.
తమ వాదనలకు ఏకీభవించి ఐదు మంది దోషులు వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిందని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు. దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో దోషులకు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్ష విధించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో 12 ఏళ్ల తరువాత తీర్పు రావడం సంతోషకరమన్నారు. ఎన్ఐఏ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ బాంబ్ బ్లాస్ట్ కేసులో చనిపోయిన వారంతా పేద ప్రజలని తెలిపారు. ఒక మతానికి చెందిన వారంతా ఈ బ్లాస్టలకు పాల్పడ్డారని మండిపడ్డారు. చనిపోయిన వారిలో అన్ని మతాల వారు ఉన్నారన్నారు. జిహాద్ అంటే అమాయకులను చంపడమేనా అని ప్రశ్నించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న యాసిన్ బాత్కాల్ ఇంకా దొరక లేదన్నారు. ఉరిశిక్ష కాకుండా ప్రజా కోర్ట్‌లో ఎన్‌కౌంటర్ చేయాలని ఎన్ఐఏ వారిని కోరుతున్నానని.. ఈ మేరకు వారు అనుమతి తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

## ఐదుగురు దోషులకు ఉరిశిక్ష

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్



తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణలో మరో 604 కొత్త మద్యం బ్రాండ్లు

మొదటిపేజీ తరువాయి..

స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు- ఆబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీ-జీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు- పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు- ప్రొహిబిషన్ అండ్ ఎ-కై-÷-సజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు-తెలిపారు.

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ప్రభుత్వం మంగళవారంనాడు ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్టు మైనారిటీ- వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు- ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బీఆర్ఎస్



మొదటిపేజీ తరువాయి..

అనుమతి పొందుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు-ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు-ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్‌ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల వివక్ష

మొదటిపేజీ తరువాయి..

వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు.

## మమతా బెనర్జీకి సుప్రీంలో ఊరట

### టీచర్ పోస్టుల సిబిఐ విచారణ అవసరం లేదని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్8(ప్రజాజ్యోతి): మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు- గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్ మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడం పై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక పక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీ-చర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీ-వల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

**In the Court of the JUNIOR CIVIL JUDGE At Adilabad**
**O.S.No.64/2018**

Between:
**IDBI Bank Limited** ........ **Plaintiff**
And
**Mohammed Noor Khan & Others** ....... **Defendants**

To
1. Mohammed Noor Khan S/o Mohammed Ala Noor Khan.
   Age: 40 Yrs, Occ: Business,
   R/o H.No. 2-1-332, Bokkalguda, Adilabad
2. Mohammed Rafeeq Khan S/o Allanoor Khan
   Age: 32 Yrs, Occ: Business,
   R/o H.No. 2-1-332, Bokkalguda, Adilabad

Whereas, the Plaintiff has instituted a suit for the recovery against you for Rs. 57,414/-.

You are here by required to appear to in this court on 16-04-2025 at 10-30 A.M in person or by pleader duly instructed able to answer all material question relating to the above proceeding.

Also take notice that in default of your appearance on the aforesaid day these issues will be settled and the petitioner hear and determined in your absence. You shall also bring with you or send by your pleader any document on which intend to rely in support of defence, you are required to file a written statement in the court.

Sd/-
**Bipin Kumar Patel**
Advocate for the Plaintiff,
ADARSH Building,
N.H.No.7, Adilabad
Mobile: 09963934500

Dt: 08-04-2025

## ఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

• జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు సహాయ కారిగా ఉంటుందని అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు దగ్గ రుండి నేర్పించాలని, ఈఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. తలమడుగు మండలం ఖోడద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మ ధ్యాహ్నం భోజనం, కిచెన్, స్టో ర్ రూమ్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. అనంతరం ఏఐ ద్వారా అందిస్తున్న విద్యా బోధనను విద్యార్థులు ఎలా ఉపయోగించు కుంటు న్నారో పరిశీలిస్తూ విద్యార్థికి కూడికలు, తీసివేతలు ఎలా చే యాలో దగ్గరుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా బోధించారు. ప్రభు త్వం ప్రాథమిక విద్య బలోపే తం చేసెందుకు ప్రాథమిక పా ఠశాలలో వెనకబడిన 3,4,5 తరగతుల విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవ డంతో పాటు వారిలో విద్యా ప్రమా ణాల మెరుగుదలకు ఏఐ భోద న ఎంతో సహాయకారిగా పని చేస్తుందని, అందుకు ఉపాధ్యా యులు విద్యార్థులకు దగ్గరుం డి నేర్పించాలని అన్నారు.ఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్ర త్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా దాదాపు 45 నిమిషాల పాటు విద్యార్థులతో గడిపి దగ్గరుండి ఎలా చేయా లో నేర్పించారు. అంతకు ముం దు మధ్యాహ్నం భోజనం నా ణ్యత ప్రమాణాలు మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.స్టోర్ రూం, కిచెన్ పరిశీలించి పలు సూచ నలు సలహాలు చేశారు.ఈ కా ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, త హసీల్దార్, ఎంఈఓ, తదితరు లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం





**బోథ్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని న్యూ కాలనీలో నివాసముంటున్న మాల్వే శ్రీనివాస్ ఇల్లు మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా కూలిపోయింది. దీంతో దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో ఉండి దాతల సహాయం కోసం ఎదురుచూశాడు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన మీర్ ఇర్షాద్ అలీ అనే యువకుడు తన వంతుగా తక్షణ సాయంగా మూడు వేల ఆర్థిక సహాయంతో పాటుగా 25కిలోల బియ్యం అందించి తన మానవతను చాటుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి శ్రీనివాస్. కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు మానవతావాదులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు






**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి) :** సీయం రేవంత్ రెడ్డి, టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తె లంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనా క్షినటరాజన్ ఆదేశాలతో ఆది లాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి సూచనలతో ఆది లాబాద్ నియోజకవర్గం వ్యా ప్తంగా జైబాపు, జైభీం ,జై సం విధాన్ నినాదాలతో పల్లెలు మార్మోగుతున్నాయి. ఆయా మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కంది శ్రీనివాస రెడ్డి అభిమానులుని యోజకవర్గంలలోని అన్ని మం డలాలు గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేపట్టారు. ఇంటింటికి జైబాపు, జైభీం, జై సంవిధాన్ నినా దా లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. మంగళవారం అదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని అంకోలి, చించుఘాట్,లాండ సాంగ్వి, చాందా(టి), అర్లి(బి), రాంపూర్, పొచ్చెర, అంకాపూర్, లోకారి, శివఘాట్, భోరజ్ మండలం మాండగడ, గిమ్మ, జైనథ్ మండలం కాప్రి, సాత్నాల మండలం సుందరగిరి, బేల మండలం బెదోడ, సిర్సన్న గ్రామాలలో నాయకులు పాద యాత్ర చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ఆయా మండలాలు, గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఉసికేను మింగుతున్న బకాసురులు

• అడుగంటి పోనున్న నీటి జలాలు
• భావితరాలకు ప్రమాదం పొంచి ఉన్న ప్రమాదాలపై పట్టించుకోని ప్రభుత్వ అధికారులు




**కొమరం భీమ్ ప్రతినిధి ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి :** జిల్లాలో గల సహజ సంపద ను కొల్లగొడుతున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు జిల్లాలో సహజ అడవులు అటవీ సంపద వాగులు వంకలు ఓర్రెల్లోగల సహజ సిద్ధమైన ఉసుకే ని నిత్యం జిల్లాలో వేల సంఖ్యలో ఉసికెను తోడేస్తూ కోట్లు సంపాదిస్తున్న అక్రమార్కులను అదుపు చేయలేని ప్రభుత్వ అధికార యంత్రాంగం మొన్నటికి మొన్న ప్రభుత్వం ఉసుకేను అక్రమంగా తరలించకుండా నిబంధనలు పెట్టి వారి వద్ద నుంచి రుసుము చెల్లించాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన కానీ ఉసికె అక్రమ వ్యాపారం అదుపు కాని వైన్యం ప్రభుత్వానికి రుసుము చెల్లించిన వారు ఓ పక్క ఒక దానికి పర్మిషన్ తీసుకుంటే వందలాది వేలాది ట్రాక్టర్ల లారీలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా యజత్తగా దర్జాగా తాము ప్రభుత్వ అధికారులకు ముడుపుల చెల్లించామన్న ఆలోచనతో ఇష్టం వచ్చినట్లు భూగర్భ జలాలను అడుగంటిస్తూ ఉసుకేను తోడుతున్న మౌన పాత్ర పోషిస్తున్న జిల్లా అధికారులపై చట్టరీత్య చర్యలు వెంటనే చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వానికి చాలాన రూపంలో డబ్బు సమకూర్చొస్తున్న వాటిని ముడుపులుగా భావిస్తున్నారా లేక మాకెందుకులే అన్నా చందంగా చూస్తున్నారా అధికారులు ఇంత దర్జాగా అక్రమ ఉసుకే వ్యాపారం కొనసాగుతున్న ప్రభుత్వ మండల సంబంధిత శాఖ అధికారుల మౌనం వెనుక మాయాజాల పాత్ర ఏమిటి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అడ్డుపడుతున్న అధికారులను వెంటనే విధుల నుండి తొలగించి జిల్లా అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని కోరిన స్థానికులు జిల్లా లో వివిధ మండలాల్లో వందల కొలది ట్రాక్టర్లు లారీలతో వాగులు వంకలు అన్న తేడా లేకుండా ఉసుకేని తోడేస్తూ లక్షల్లో అక్రమ సంపాదన చేస్తున్న అక్రమార్కులపై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై చట్టరిత చర్యలు చేపడుతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉంది.

## షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జాతీయ కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో గల మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సంచాలకులు డా. జి. సునీల్ బాబు, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల, పెద్దపల్లి డి.సి.పి.లు ఎ. భాస్కర్, పి.కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టి పరిహారం అందించాలని, ఎఫ్.ఐ.ఆర్., కన్విక్షన్లకు సంబంధించి సరైన విధముగా పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కేసులలో 60 రోజుల లోగా చార్జ్ షీట్ నమోదు చేయాలని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం విషయంలో జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందని, తదుపరి బడ్జెట్ కొరకు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి.ల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 35 లక్షల రూపాయలు మంజూరు కాగా 14 కులాంతర వివాహ జంటలకు అందించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద జిల్లాలో 13 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5 మంది అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వీరిలో ముగ్గురు విద్యార్థులకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మిగిలిన ఇద్దరు విద్యార్థులు సంబంధిత పత్రాలను ఆన్లైన్లో సమర్పించిన తరువాత నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలోని హత్య, అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. కోర్టు లేనందున అట్టి కోర్టు ఏర్పాటుకై పరిశీలించాలని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా కమీషన్ సభ్యులు స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం అట్రాసిటీ కేసులకు సంబంధించి డివిజన్ల వారిగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజస్వ మండల అధికారులు, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి ఎ.సి.పి.లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 12, 13, 14, తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలకు

## గిరిజన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ గోడం గణేష్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి) :** ఈనెల 12 13 14 మూడు రో జులపాటు కొమరం భీమ్ పో రాట గడ్డ జోడేఘాట్లో జరుగనున్న తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు పె ద్ద సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని రాష్ట్ర కో క న్వినర్ గోడం గణేష్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాయ్స్ హాస్టల్లో తుడుం దెబ్బ రాష్ట్ర మహా సభలకు సం బంధించిన కరపత్రాలను ఆది వాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు వి డుదల చేశారు. ఆదివాసీ హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ,రాష్ట్ర మహా సభలను ఈనెల ఏప్రిల్ 12,13,14 తేదీ లలో కొమురం భీమ్, ఆసిఫా బాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్లో, నిర్వహించ డం జరుగుతుందని, ఈ రాష్ట్ర మ హాసభలకు తెలంగాణ రాష్ట్రం లోని, అన్నీ జిల్లాల, మండల కమిటీ, డివిజన్ కమిటీ, జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ బాధ్య లు, అనుబంధ సంఘాలు, తు డుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొన సాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చే సెందుకు భవిష్యత్ కార్యాచరణ చేసి ఆదివాసీల,మనుగడ ను కోల్పోతున్న, ఆదివాసీస మూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగంలోని ఆదివాసీ హక్కులు, చట్టాలను జి, ఓలు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసా గిం చాలని అన్నారు, రాష్ట్రములో ఆదివాసీల భవిష్యత్ ప్రశ్నార్థ కంగా మారి తీవ్ర నిరాశ కు గు రైందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి క ర్ణకు గురైనాయని, ఆదివాసీల కు విద్యా, ఉద్యోగ, ఉపాధి అ భివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీ లు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రములోని ఆదివాసీలు ఎదుర్కొం టున్న సమస్యలను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారని, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, కుట్రలను తిప్పి కొట్టెందుకు, ఆదివాసులు సం సిద్ధం కావాలని సంక ల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పా టు చేయడం జరుగుతుందని, ఈ మహా సభలకు సంబంధిం చిన కరపత్రాలు విడుదల చే శారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలకు తె లంగాణ రాష్ట్రంలోని తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా, మండల అ నుబంధ సంఘాల నాయకు లందరూ అధిక సంఖ్యలో పా ల్గొని రాష్ట్ర మహాసభలను వి జ యవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గోడం గణేశ్ తుడుం దేబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ తో పాటు వేట్టి మనోజ్ తుడుందేబ్బ జిల్లా ప్ర దాన కార్యదర్శి,సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జి ల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షు లు,వెడమ ముకుందరావు మండల అధ్యక్షులు, కుమ్ర గో విందరావు, గెడం ఆనంద రా వు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో శిక్షకుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :** జిల్లా క్రీడా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాల నిర్వహణ కొరకు ఆసక్తి గల పి.డి. /పి.ఈ.టి., సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గం.ల నుండి 8.30 గం.ల వరకు సాయంత్రం 5 గం.ల నుండి 6 గం.ల వరకు శిక్షణ అందించవలసి ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలోని 14 సం.ల బాల బాలికలకు మాత్రమే శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షకులకు క్రీడా ప్రాధికార సంస్థ నుండి పారితోషికం అందించడం జరుగుతుందని, క్రీడా సామాగ్రి కొంత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల పి.డి. పి.ఈ.టి.లు, సీనియర్ క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గం.ల లోగా జిల్లలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని రెండవ అంతస్తులోని 28వ నంబర్లో గల జిల్లా క్రీడా యువజన సేవల శాఖ కార్యాలయంలో స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, క్రీడా ప్రావీణ్య ధృవపత్రాల నకల ప్రతులు జతపరిచి దరఖాస్తు చేయాలని, వివరాలకు 9963539234 నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఇంటింట కొత్త రేషన్ కార్డుల సర్వే



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 8 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఇంటింటా కొత్త రేషన్ కార్డు లా సర్వే మండల అధికారి ఆర్ఐ నూర్ సింగ్ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డుల కోసం ఆయా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయుచున్నారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఆయా లబ్ధిదారులకు కొత్త కార్డులు మంజూరు చేయనున్నారు, రేషన్ కార్డు అప్లికేషన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది, ప్రజా పాలన, ప్రజావాణి, ప్రత్యేక గ్రామసభలు, కుల గణన సర్వే సమయంలో దరఖాస్తులు తీసుకోగా, ఇటీవల మీసేవ కేంద్రాల ద్వారా కూడా స్వీకరించిన అప్లికేషన్లు స్వీకరించారు ఆయా దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణకు మండల అధికారులు ఇంటింటికి వెళ్లి విచారించుచున్నారు ఈ విచారణలో అరులని తేలితే వారికి కొత్త కార్డులు మంజూరు చేయనున్నారు, ఇంటి యజమానికి కుటుంబ సభ్యుల పేర్లు, వారి యొక్క వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు, వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకున్నట్లు తెలిసింది. వీరిలో అరులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తే లబ్ధి చేకూరుస్తుందని. ఆరోగ్యశ్రీ, కుల, ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు, ఫ్రీ కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటున్న నైపథ్యంలో రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆర్ ఐ,నూర్ సింగ్, రమేష్, బి ఎల్ ఓ హేమలత. పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి జిల్లాల ఆశ్రమ గురు కులాల పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గిరిజన శిక్షణ స హాయం పథకం ద్వారా రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ (ఎం పిసి) లో అడ్మిషన్స్ఉచిత ఐఐటీ, జెఇఇ, శిక్షణ కై ఎంపిక పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. కే బి కాంప్లెక్స్ లో 586మంది విద్యార్థులకు 3 కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్ష కొనసాగే సమయంలో కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ఏర్పాటు చేశారు. పరీక్ష సమయం కంటే గంట ముందు నుంచే విద్యా ర్థులను లోనికి అనుమ తించా రు. ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లే కుండా ఏ ఎన్ ఎం తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందు బా టులో ఉంచారు. గిరిజన శిక్షణ సహాయం ఐ ఐ టి, జె ఈ ఈ, ఎంసెట్ పరీక్షకు 586 ధరకాస్తు చేసుకోగా పరీక్ష కు 538 మంది విద్యార్థులు హాజరు కాగా 48 మంది గైర్హాజరైనట్లు పి ఓ తెలి పారు. విద్యార్థుల హాజరు శా తాన్ని అడిగి తెలుసు కు న్నా రు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల ని సూచించారు. అనంతరం విద్యార్థులు పరీక్ష రాస్తున్న వి ధానాన్ని పరిశీలించి భయం లే కుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఇక్కడ బందోబ స్తు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు చేశారు. పరీక్ష రా స్తున్న విద్యార్థులను చూసి ప లు సూచనలు చేశారు.



# పంట కోత ప్రయోగాలతో దిగు బడి అంచనా వేయవచ్చు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 8, (ప్రజా జ్యోతి) :** పంట కోత ప్రయోగాలతో దిగు బడి అంచనా వేయవచ్చని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. పంట కోత ప్రయోగాలతో వంట దిగుబడిని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మంగళవారం తల మడుగు మండలం ఖోడద్ గ్రామ రైతు పొలంలో జొన్న పంట కోతను క్షేత్ర స్థాయి లో జిల్లా కలెక్టర్ రా జర్షి షా పరిశీలించారు.ఈ సందర్భంగా జొన్న పంట కోస్తు న్న తీరును స్వయంగా దగ్గరుం డి పరిశీలించారు.కోసిన జొన్న కంకులు ఎన్ని కిలోలు ఉన్నా యో తూకం వేసి తెలుసు కు న్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలతో దిగుబడి అంచనా వేయడం జరుగుతుం దని, జిల్లాలో రైతులు ఎక్కువ గా జొన్న పంటను వేయడం జరిగిందనీ,ఎకరానికి ఎన్నికిలోలు పంట వస్తుందన్న అంచ నాలను ప్రభుత్వానికి పంపిం చడం జరుగుతుందని అన్నా రు. పంట కోత ప్రయోగం (క్రాప్ కటింగ్ ఎక్స్పరిమెంట్,సిసిఈ) అనేది, ఒక గ్రామం లేదా ప్రాం తంలో పంట దిగుబడిని అం చనా వేయడానికి ఉపయోగిం చే ఒక పద్ధతి అని, ఇది పంట దిగుబడిని లెక్కించేందుకు ఒక ప్రామాణికమైన విశ్వసనీయ మైన పద్ధతిగా





పరిగణించబ డుతుందని అన్నారు. పంట దిగుబడిని అంచనా వేయడానికి, పంటల బీమా, పంటల ఉత్పత్తి, ఆహార భద్రత వంటి విషయాలకు సంబంధించిన ని ర్ణయాలు తీసుకోవడానికి ఉప యోగపడే సమాచారాన్ని అం దించడానికి, జాతీయ స్థాయిలో పంట దిగుబడిని అంచనా వేయడానికి ఉపయోగపడు తుందని, పంట పండిన పొలం లో ఒక నిర్దిష్ట ప్రాంతం (సాధా రణంగా 1 చదరపు మీటర్)ను ఎన్నుకోవడం అన్నారు. ఆ ప్రాంతంలోని పంటను కోసి, దాని బరువును, దిగుబడిని కొల వడం ఈ సమాచారాన్ని ఉప యోగించి, ఆ ప్రాంతంలోని మొత్తం పంట దిగుబడిని అం చనా వేయడం జరుగుతుందని తెలిపారు.

**పంట కోత ప్రయో గం ద్వారా లభించే ప్రయోజనాలు :**

పంటల దిగుబడిని ఖచ్చితం గా అంచనా వేయడానికి ఉప యోగపడుతుందని, పంటల బీమా, ఇతర వ్యవసాయ కా ర్యక్రమాల ప్లానింగ్ కి ఉపయో గపడుతుందని కలెక్టర్ తెలి పా రు.పంటల దిగుబడిని పెంచ డానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి సహాయపడు తుందని అన్నారు.

**ప్రధాన సూచనలు :** పంట కోత ప్రయోగాలు పారద ర్శకంగా నిర్వహించాలి. పంట కోత ప్రయోగాల ద్వారా సేక రించిన సమాచారాన్ని ప్రభు త్వానికి అందించడం జరుగు తుందని, సుమారు లక్ష ఎకరా ల లో జొన్న పంట ను వేయ డం జరిగిందనీ, త్వరలో కొను గోలు కేంద్రాలను ప్రారంభించ డం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ మోహన్, సిపిఓ వెంకట రమణ, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన గద్వాల
# బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

- క్రీడలు ఆడే ప్రతి ఒక్కరూ స్నేహభావంతో ఆడాలి - క్రీడాల్లో గెలుపు ఓటమీ సహజమే





**గద్వాల( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 08:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బల్గెర గ్రామంలో దిగంబరస్వామి జాతర సందర్భంగా గట్టు మండలం మాజీ జడ్పీటీసీ, బాసు శ్యామల, హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొని రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు.అనంతరం బాసు హనుమంతు నాయూడు మాట్లాడుతూ..యువకులు క్రీడాలు ఆడడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయి యువకులు క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు మరియు ఉల్లాసంగా ఉంటారు చురుకుతనంతో ఉంటారు యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతుందని అన్నారు..క్రీడల్లో గెలుపోటములను సమానంగా ప్రతి ఒక్కరు స్వీకరించాలి అని తెలిపారు,గత కేసిఆర్ ప్రభుత్వంలో సైతం క్రీడలకు అధిక ప్రాధాన్య ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, మద్దిలేటి, బాసు గోపాల్, వీరన్న, బొజ్జయ్య నాయుడు, బత్తలయ్య, సిద్దు, దోర్నాల వీరేష్,ఆంజనేయులు, రాజుగోపాల్, రాజు, వీరేష్, నాయుడు, జాను, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగంబండ ప్రాజెక్టుపై భారీ మొసలి కలకలం

- భయభ్రాంతులకు గురైన సంగంబండ గ్రామ ప్రజలు, రైతులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** సంగంబండ రిజర్వాయర్ కట్టపైకి భారీ మొసలి రావడంతో ప్రజలు, మత్స్యకారులు బయందోళనకు గురైన సంఘటన మంగళవారం మఖ్తల్ మండలంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టపైకి ఆరు అడుగుల మొసలి రావడంతో ఒక్కసారిగా బాటసారిలు సంగం బండ గ్రామ ప్రజలు రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. తెల్లవారుజామున ఆరు అడుగుల మొసలి రిజర్వాయర్ కట్టపై ప్రత్యక్షమై కలకలం రేపింది. రిజర్వాయర్ కట్ట పైకి మొసలి రావడం చూసిన కొందరు రైతులు స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫారెస్ట్ సెక్షన్ అధికారి వెంకటేశ్వర్లు సిబ్బంది విజయ్ మొసలిని తాళ్లతో బంధించారు. మొసలిని మళ్లీ సంగంబండ ప్రాజెక్టులో వదిలితే పశువులపై మనుషులపై దాడి చేసే అవకాశం ఉంటుంది కావున మొసలిని ఇక్కడ వదలవద్దు అని ప్రజలు కోరడంతో ఫారెస్ట్ సిబ్బంది తాళ్లతో కట్టేసిన మొసలిని ఆటోలో తీసుకువెళ్లి గుడెబల్లూర్ గ్రామం టై రోడ్ సమీపంలోని కృష్ణా నదిలో వదిలినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. అయితే పట్టుకున్నటువంటి మొసలిని ఫారెస్ట్ అధికారులు ఎప్పటికీ నీరు ఉండే జూరాల ప్రాజెక్టులో వదలకుండా కొద్దిపాటి నీరు ఉండే కృష్ణా నదిలో వదలడం వల్ల మళ్లీ అవి జనవాసాల్లోకి వస్తాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్08:** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం గంజాయి కాకుండా బీడీ, సిగరెట్, మద్యం లాంటివి కూడా విద్యార్థుల పై ప్రభావం చూపే ఆస్కార%శీ% ఉందని, కళాశాలల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య స్పందిస్తూ జిల్లాలో 109 అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలో 2022 లో మూడు కేసులు, 2024 లో మూడు కేసులు నమోదు అయ్యాయని ప్రస్తుతం ట్రయల్ నడుస్తున్నాయని డి.ఎస్.పి వివరించారు. ఇకపై జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేట ను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వచ్చే సమావేశానికి జిల్లా ఆరోగ్య శాఖ అధికారి, సైకాలాజిస్టు కూడా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేఘా గాంధీ, ఎక్సైజ్ సి ఐ లు అశోక్ కుమార్, బాల కృష్ణ, ఎస్ ఐ లు గురవయ్య, ఎల్.ఎస్. శిరిషా, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, డీపీ ఆర్ ఓ ఎం.ఏ. రషీద్, డీ.ఐ.ఈ.వో సుదర్శన్, డీఈఓ గోవిందరాజులు, సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా "పోషణ పక్షోత్సవాలు"ప్రారంభం



**మల్దకల్ ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** పోషణ పక్షోత్సవాలులలో భాగంగా మల్దకల్ ఆరవ అంగన్వాడి కేంద్రం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీ ల సమావేశం లో పాల్గొని, గర్భిణీ స్త్రీ ఆరోగ్యంపై 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణుల్లో కచ్చితమైన బరువు పెరుగుదల గురించి మరియు,2 సం.రాల లోపు వయసు గల పిల్లల సంరక్షణ లపై ఆరోగ్య సలహాలు, సూచనలు మరియు పోషకాహార జాగ్రత్తలు పాటించాలని ఆ కాలనీ వాసులకు వివరించారు."పోషణ పక్షం"కార్యక్రమాల ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని తెలియజేశారు.అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తల్లిద%శీ%ద్రుల సమక్షంలో పిల్లల బరువులు ఎత్తులు తూచడమైనది. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్ ,చైల్డ్ లైన్ ప్రకాష్ , బ్లాక్ కోఆర్డనేటర్ శశికళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ సురేఖమ్మ,లక్ష్మీ రంగమ్మ, మహేశ్వరమ్మ, నవీన, పుష్ప, సునీత, గర్భిణీ స్త్రీలు, ఏజి గర్ల్స్ తల్లులు, హాజరయ్యారు

# మార్లబీడు గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 08:** ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం చేయడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా డీసీపీఓ నరసింహ హాజరై మాట్లాడుతూ..బాలల పరిరక్షణ అన్నది గ్రామ స్థాయి నుండి పటిష్టం కావాలి అని బాల్య వివాహాలను అరికట్టడానికి కృషి చేయాలని, ఎక్కడైనా బాలలపైన శారీరక, మానసిక,లైంగిక వేధింపుల గురిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని,దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు,బడిలో పిల్లలు ఉంటే ఎలాంటి సమస్యలు రావు అని కావున గ్రామంలోని పిల్లలంతా క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని అన్నారు, అలాగే పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా గర్భిణీ స్రీలకు,బాలింతలకు, శిశువులకు తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాలు పాటించాలని మరియు పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు అని అన్నారు.జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ,బాల్య వివాహాలు బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్,పంచాయతీ కార్యదర్శి సరిత,బీపీఎం యువరాజు,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్, అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి,ఎస్తారమ్మ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో శృతిమించుతున్న టీచర్ల ఆగడాలు

- నాగనూలు కాస్తూర్బా పాఠశాలలో టీచర్ వేధింపులు
- ఆత్మ హత్యకు పాల్పడ్డ విద్యార్థి
- విధ్యాధికారికి ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు
- టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్
- టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకుంటాం
- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్









**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి** గురుకులాల్లో టీచర్ల ఆగడాలు రోజు రోజుకు శృతిమించుతున్నాయి,మొన్న ఒక ప్రిన్సిపల్ అసభ్యంకర పదజాలంతో విద్యార్థిని దూశించిన సంఘటన మరువకముందే ఈ నెల 7 సోమవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా పాఠశాలలో కళ్యాణి అనే మరో ఇంగ్లిష్ టీచర్ సైకోగా మారి రెచ్చిపోఇంది.యామిని అనే విద్యార్థి ఇతర టీచర్లతో చనువుగా ఉండడం ఓర్వలేక స్టడీ అవర్స్ కు ఆలస్యంగా వచ్చిందనే కోపంతో అమ్మాయిని టార్గెట్ చేసి మూడు గంటల పాటు నిలిచోబెట్టి కనీసం తాగేందుకు మంచినీళ్ళు, వాష్ రూమ్ కు వెళ్లేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా వేధించడంతో విద్యార్థిని యామిని మనస్థాపానికి గురై ఎవరికీ చెప్పుకోలేక కత్తితో చేయి కోసుకొని ఆత్మహత్యకు యత్నించడంతో గమనించిన ఇతర టీచర్లు స్పందించి ప్రమాదం జరగకుండా అప్రమత్తమవడం తో పెద్ద ప్రమాదం తప్పింది.జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో యామిని తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని డిమాండ్ చేశారు.విద్యార్థిని యామినికి విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపి పాఠశాలకు చేరుకొని టీచర్ కళ్యాణి పై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం తో ఇలాంటి ఈ సమస్యలు ఎదురవుతున్నాయని,జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. -టీచర్ కళ్యాణి పై చట్టపర చర్యలు తీసికుంటాం -జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఫిర్యాదు మేరకు జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ సోమవారం గురుకుల పాఠశాలకు చేరుకొని జరిగిన సంఘటన పై విచారణ చేపట్టారు.అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ టీచర్ కళ్యణి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆందోళన విరమించి సహకరించాలని విద్యార్థి సంఘాలకు,తల్లి దండ్రులకు హామీ ఇచ్చారు.

# గద్వాల టౌన్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

- స్టేషన్ దగ్గరికి పిలుచుకొని ఫోన్ లాక్కొని చేయి చేసుకోవడం జరిగింది
- నేను చెప్పినట్టు వినకపోతే ఎన్కౌంటర్ చేసి చంపేస్తా ఎవరికన్నా చెప్పుకో అంటున్న ఎస్ఐ
- న్యాయంచేయాలనికోరినపట్నం సత్యనారాయణ



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 08:** జోగులంబ గద్వాల జిల్లా గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ (భూమి)సివిల్, వ్యవహారంలోజోక్యం చేసుకొని పట్నం సత్యనారాయణ అనే వ్యక్తిపై చేయించుకుని పచ్చిబూతులతో దుర్భాషలాడి నేను చెప్పినట్టు వినకుంటే ఎన్ కౌంటర్ చేసిచంపుతానని, భయభ్రాంతులకు గురిచేశారని గద్వాలజిల్లా డీఎస్పీకి ఫి ర్యాదుచేశానని గద్వాల్ టౌన్ ఎస్ఐ పై చట్టపరమైన చర్యలుతీసుకుని తనకు న్యాయం చేయాలని పట్నం సత్యనారాయణ మాట్లాడిన విజువల్స్ సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారింది. వివరాల లోకి వెళితే జోగుజోగు లాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లిచౌరస్తా గ్రామానికి చెందిన కీర్తిశేషులు పట్నం తిమ్మప్పకుమారుడు, పట్నం సత్యనారాయణ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులకు సంబంధిం చినటువంటి భూమివ్యవహారం, విషయమై గద్వాల పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వచ్చిందని పట్నం. సత్యనారాయణ మూడవ చిన్నాన్న పట్నం వెంకట నరసయ్య వెళ్లగా గద్వాల శివారులోని మీకు మీ భాగస్తులైన పట్నంశేషాద్రి, పట్నంపద్మమ్మకు చెందిన సర్వేనెంబర్ 730,733 లకుసంబంధించిన భూమిలో మీలో ఒక భాగం శేషాద్రి ప్రైవేటు సర్వేయర్ చేత తమ భాగం భూమిని సర్వే చేయించుకుని హద్దురాళ్లు పాతించుకుంటాడని జెసి బి ద్వారా భూమిని చదునుచేయించు కున్నాడని అందులో షెడ్డులునిర్మించుకుంటాడని దానికి మీరందరూ ఒప్పుకొని ఎలాంటి చర్యలకు అడ్డుపడకుండా ఉండాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ఒత్తిడి చేశారు దనికి మేము ఒప్పుకోలేదని ఇది మా పెద్దలనుండి వంశంపారపర్యంగా మాకు సంక్రమించిన భూమి అని పట్నం సత్యనారాయణ చెప్పడంతో మాబంధువుల పక్షాన ఎస్ఐ మాట్లాడుతూ, ప్రైవేటు సర్వేయర్ చేత భూమిని సర్వే చేయించుకోవాలని, కాదని అభ్యంతరం చేస్తే మీపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకుపంపిస్తానని బెదిరించడం జరిగింది మరియు పొలం సర్వేను మీరు అడ్డుకోలేరని పచ్చిబూతులు తిడుతూ నానారకాల దుర్భాషలాడారని భయభ్రాంతులకు గురి చేశారని, ఇట్టివిషయంపై గద్వాల జిల్లా డిఎస్పి కి ఫిర్యాదుచేశామని పట్నం సత్యనారాయణ మీడియాకు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నన్నుబెదిరించిన, సమయంలోనాకు సంబంధించినటువంటి వ్యక్తులు కూడా అందుకు సాక్షులుగా ఉన్నారు నాపైచేయి చేసుకొని మమ్మల్ని పచ్చిబూతులు మాట్లాడి మాపై అక్రమ క్రిమినల్ కేసులు పెట్టిఎన్కౌంటర్ చేసి చంపేస్తానని మమ్మల్ని బెదిరించిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి.

## మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన
## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీయన్ రెడ్డి





**(ప్రజా జ్యోతి) వంగూర్ ఏప్రిల్ 8** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణలో వంగూరు మాజీ సర్పంచ్ వేనేపల్లి నరసింహారావు మాజీ సర్పంచ్ వేనేపల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా కుమారులు, లక్ష రూపాయలతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్ ను మంగళవారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేనేపల్లి నరసింహారావు లక్ష్మమ్మ కుమారుడైన మాజీ సర్పంచ్ గణేష్ రావు సతీమణి దీప లను శాలువాతో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.న్ రెడ్డి ,ఎంపీడీవో బ్రహ్మాచారి, ఎంఈఓ మురళి మనోహర్ ఆచారి, ఆ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, దీపలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్, భాస్కరరావు, అక్కి ఎల్లా గౌడ్, యాదగిరిరావు, డిండి బాలస్వామి, రాజా రంగారావు, శివరాములు ,హరినాథ్, మంద రాజేందర్ రెడ్డి, హమీద్, మురళి, వెంకటస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ శంకర్ త్వరగా
# కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):** మంగళవారం ఉదయం సింగపూర్ లోని టమాటో కుకింగ్ స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కు చేతులకు, కాళ్లకు గాయాలు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్ళడంతో అస్వస్థత గురైనట్లు తెలియడంతో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆందోళనకు గురయ్యారు. దీంతో సమ్మర్ క్యాంపులో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన తమ అధినేత కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మార్క్ శంకర్, త్వరగా కోలుకోవాలని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆశీస్సులు వారిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, దండు గౌడి బాల్ రెడ్డి, గోవింద్, రవి కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి చేసిన నాయకులు





**నర్వ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నర్వ మండల పరిధిలోని రాయికోడు,జక్కన్న పల్లి,జంగం రెడ్డిపల్లి,ఉందే కోడు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్,మండల నాయకులు ప్రారంభించారు. రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ మండలంలోని పలు గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు,ేంషన్ షాప్ డీలర్లు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గరిడేపల్లి,ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి):
సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ బండ కవిత ప్రారంభించారు.



మంగళవారం సూర్యాపేట గరిడేపల్లి మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పిఎసి చైర్మన్ జె.కమలా తో కలిసి ప్రారంభించారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి విక్రయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు.ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకి రూ.2320,బి గ్రేడ్ ధాన్యానికి 2300 చొప్పున చెల్లించటం జరుగుతుందన్నారు. రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, వ్యవసాయ శాఖ ఏఈఓ త్రివేణి,సంఘం కార్యదర్శి తవిడబోయిన గోపయ్య,సంఘ సిబ్బంది యడవెల్లి వెంకటేశ్వర్లు, ఉల్లెందుల సతీష్,సందీప్, రైతులు అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల పిఏసిఎస్ సీఈఓగా వెంకన్న

నిడమానూరు,ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి): వెనిగండ్ల పిఏసిఎస్ నూతన సీఈఓగా నల్లపురాజు వెంకన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా నూతన సీఈఓ వెంకన్న మాట్లాడుతూ సీఈఓగా నియమాకానికి సహకరించిన



చైర్మన్,వైస్ చైర్మన్, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ వెనిగండ్ల పిఎసిఎస్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వెనిగండ్ల పిఏసిఎస్ పరిధిలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకుంటామని అన్నారు. అదేవిధంగావెనిగండ్ల పిఏసిఎస్ పరిధిలోని రాజన్నగూడెం ధాన్యం కొనుగోళ్లు కేంద్రంలో రెండు రకాలు దొడ్డు,సన్న రకం ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.ఇదేవిధంగా సన్న రకం పిఏసిఎస్ కోనుగోలు కేంద్రానికి తరలించిన ధాన్యానికి మాత్రమే మద్దతు ధర తో పాటు క్వింటాకు రూ.500బోనస్ లభిస్తుందని తెలిపారు.అనంతరం నూతన సీఈఓగా బాధ్యత స్వీకరణ సందర్భంగా వెంకన్న ను పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## విక్రమ్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, ఏప్రిల్ 8,(ప్రజా జ్యోతి):
ఇటీవల అనారోగ్యంతో మరణించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంపటి మాజీ సర్పంచ్ దాయం విక్రమ్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మందుల సామెల్ మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల పరిధిలోని



వెంపటి గ్రామంలో విక్రమ్ రెడ్డి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ని ఆమె కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్,తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పసుల అశోక్ యాదవ్, పేరాల వీరేష్, జుమ్మిలాల్, భాష బోయిన వెంకన్న తదితరులు ఉన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవోకు వినతి

నడిగూడెం, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి:
గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దాసరి సంజీవయ్యకు ఫీల్డ్



అసిస్టెంట్ లు మంగళవారం వినతిపత్రం అందించారు. 2025 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వినతిపత్రం అందించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.

## ఈనెల 11న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నిక

కోదాడ టౌన్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):
ఈనెల 11న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు తెలిపారు.



ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీ, లైబ్రరీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్, లేడీ రిప్రజెంటివ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పదవులకు 2025 నుంచి 2026 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఇప్పటికే అభ్యర్థులు నామినేషన్లు వేశారని నామినేషన్ల ఉపసంహరణ నేటితో ముగుస్తుందని అనంతరం తుది జాబితా ప్రకటించి ఈనెల 11న ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారులు మంద వెంకటేశ్వర్లు, మాధవరపు రామకృష్ణాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సభను విజయవంతం చేయండి

### ఏప్రిల్ 27 న వరంగల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ
### ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి
### ప్రతి పల్లెలో పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి
### నల్గొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర

దేవరకొండ, ఏప్రిల్, 07(ప్రజా జ్యోతి )
ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ




నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్బంగా ప్రతి పల్లెలో పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు.వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జర్పుల లోక్య నాయక్,మాధవరం జనార్దన్ రావు,గాజుల రాజేష్, కేతవత్ శంకర్ నాయక్, డాక్టర్ కేతవత్ రవీందర్, బొడ్డుపల్లి కృష్ణ,జానిబాబా, ఇలియాస్ పటేల్, మకాం చంద్రమౌళి,నల్లగసు సత్యనారాయణ, రెపని ఇద్దయ్య, వడత్య బాలు,పొట్ట మధు,%బాని%.జామిర్ బాబా, పగిడిమార్రి సతీష్,మేడం రాములు,రిజ్వాన్, జాఫర్, లెండల లక్ష్మీకాంత్,శ్రీను,శరత్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

### నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు,ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి) :
రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందికొండ





వెనిగండ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాజన్నగూడెం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో,సూరేపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కొప్పోలు రామారావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు సన్నరకం వరి పండించిన రైతులకు రూ.500/- బొనస్ ఇస్తున్నామన్నారు .రైతులకు ఎలాంటి మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ లు విజయ్,మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ ఎంఆర్ మురళీ చారీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ తడకమళ శేఖర్,మజ్జిగపు దయాకర్ రెడ్డి ,జంగిలి ప్రభాకర్,కాట్నం రవి,మండలి చిన్న కోటయ్య, ముదిగొండ కమలమ్మ,పోలే రవి,తోట వెంకటేశ్వర్లు, రావుల పార్వతమ్మ,ఆవుల జానకి రాములు, ఉమ్మడి రమణా రెడ్డి,సపావత్ బాలు, ఏఈవో సనుజ,పీఏసీఎస్ సీఈవో వెంకన్న,రాఘవరావు, లింగయ్య, సాయి,బోడ్డు రవి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బత్తుల అశోక్, బత్తుల యాదగిరి,నాయకులు, పిఏసిఎస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల పక్షపాత సంక్షేమ పథకాలను గ్రామాగ్రామానికి తీసుకెళ్లాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీజేపీ పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన బీజేపీ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ అంచలంచలుగా ఎదిగిందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధికి కార్యకర్తల త్యాగాలు, శ్రమ ప్రధాన కారణమని కొనియాడారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, అవి ప్రతి గడపకు చేరేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. తద్వారా బీజేపీ తెలంగాణలో మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా ఇప్పటి వరకు అమలు కాలేదని, ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, కార్యక్రమ కన్వీనర్ బైరి మహేందర్, జిల్లా కౌన్సిల్ నెం. భోగ శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, మండల



ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, బీజేవైఎం జిల్లా ప్రతినిధి తెరల శంకర్, నాయకులు సూదగాని రాజు, వడ్డేపల్లి కిషన్, యాదగిరి, కట్ట అమరేందర్ రెడ్డి, కంతి రవి, కాంద్రాజు శ్రీనివాస్, గాజుల సారయ్య, కృష్ణమూర్తి, గాదె వాసు, కిషోర్, గిరిబోయిన పరశురాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టిఎస్ఓ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

కోదాడ టౌన్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):
జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్టిఎస్ఓ (అంతర్జాతీయ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) సెకండ్ లెవెల్ పరీక్షల్లో కోదాడ శ్రీచైతన్య రెసిడెన్షియల్




విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినారు.విజేతలుగా యమ్ ప్రావిణ్య,గ్రాండ్ ప్రైజ్ 1 లాప్ ట్యాప్ ను సాధించారు.అలాగే మొదటి బహుమతిగా 2 టాబ్ లను యస్. కె నౌష్య,జె పంచాక్షర ప్రణవి,రెండవ బహుమతి ఇద్దరు విద్యార్థులు,మూడవ బహుమతి ఇద్దరు విద్యార్థులు,4,5 బహుమతులు మరో 4 గురు విద్యార్థులు,240 మంది విద్యాయులకు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లు సాధించినారు.బహుమతులు సాంధించిన విద్యార్థులను శ్రీచైతే విద్యాసంస్థల ఈజిఎం మురళీకృష్ణ అభినందించాడు.ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ గోపాలస్వామి,డిన్,ఇంచార్జిలు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ధ్యానోత్సవంలో మూడు రోజులు ఉచిత శిక్షణ

హుజుర్ నగర్, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి):
ధ్యానోత్సవంలో భాగంగా మూడు రోజులు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ జోనల్ కో ఆర్డినేటర్ సిహెచ్ వరప్రసాద్, డాక్టర్ రామారావులు తెలిపారు. మంగళవారం హుజూర్నగర్ లోని బృందావనం గృహంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని



వాసవిభవన్ లో 11, 12, 13వ తేదీల్లో 3రోజుల పాటు ధ్యానం యోగ పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ధ్యానం వలన మానసిక నిశ్చలత, ప్రశాంతత, తేలికదనం అనుభూతి చెందుతారని తెలిపారు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగి మెరుగైన ఆరోగ్యాన్ని పొందుతారని వారు చెప్పారు. ప్రతిరోజు ధ్యానం యోగ చేయడం వల్ల అసహనం అసంతృప్తి భయము ఆందోళన తొలగిపోతాయని ఆనందకర జీవితాన్ని పొంది హాయిగా నిద్రిస్తారని వారు చెప్పారు. ఆత్మవిశ్వాసం పెంపొంది వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యం వృద్ధి చెందుతాయని వారు పేర్కొన్నారు దినచర్యకు భంగం కలగకుండా పరిమిత నియమ నిబంధనలతో ధ్యానం చేసుకోవచ్చని దానికి సంబంధించిన విధానాన్ని వారు తెలియజేశారు. యోగిక ప్రాణాహుతి ప్రసారంతో మిళితమైన ధ్యాన విధానం, నిర్మలీకరణలను ఉపయోగించి కర్మను వదిలించుకునే విధానం హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సభ్యులు బి సిఎహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మహేంద్ర, రామాంజి రెడ్డి, రామకృష్ణ, యోగి, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, గుండా కాంతయ్య, , పి కోటేశ్వరరావు, ప్రభావతి, శ్రీదేవి, విజయశ్రీ, కనకదుర్గ, పద్మావతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మందనపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ దాన్ అభియాన్

### ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "జై బాపు! జై భీమ్! జై సంవిధాన్ దాన్




అభియాన్!" కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పిసిసి జిల్లా అధ్యక్షుల సమన్వయంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా మందనపల్లి గ్రామంలో ఉదయం 8 గంటలకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జిగా వచ్చిన జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞతో ప్రారంభించి, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ముందుకు తీసుకెళ్లారు. మతతత్వ శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, తన ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గ్రామస్థులలో చైతన్యం కలిగిస్తూ, రాజ్యాంగంపై గౌరవాన్ని మరింత పెంచేలా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంలో కోదాడ వాసి స్వప్నకు గోల్డ్ మెడల్

### నిర్విరామంగా 18 అధ్యాయాలు. 700 శ్లోకాలు

కోదాడ టౌన్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణానికి చెందిన కనమర్లపూడి స్వప్న భగవద్గీత పారాయణ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించింది. ప్రతి ఏటా మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద అవధూత దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత పారాయణ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే 18 అధ్యాయాలు 700 శ్లోకాలను నిర్విరామంగా




పారాయణం చేసి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతాకం గెలుచుకుంది. కాగా నేడు హైదరాబాద్ లోని దిండిగల్ లో గల దత్త ఆశ్రమంలో శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ ను అందుకున్నారు.

## గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆలేరులో మహిళల నిరసన

ఆలేరు, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి):
దేశంలో వంటగ్యాస్ ధరలు మరోసారి పెరగడంతో మహిళలపై ఆర్థిక భారం పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో మోతే భవాని అధ్యక్షతన మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళలు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మహిళలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాల్లో వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం అదే ధర వర్తించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, సంధ్య, సరిత, లక్ష్మి, రేణుక, అండాలు తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి: పోచారం



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 08 ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురై బాన్సువాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై వైద్యుల చేత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్తీ కళ్ళు తాగి సుమారు 60 మంది స్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని, ఇలాంటి కళ్ళు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మత్తుమందుతో ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని, కల్తీ కల్లు జోలికి వెళ్లొద్దని సూచించారు. ఘటన జరిగిన రోజు స్థానిక నాయకులు అందుబాటులో ఉండి బాధితులకు వైద్యం అందించాలని, కాసుల బాలరాజు రాత్రి వరకు ఆసుపత్రిలోనే ఉన్నాడని తెలిపారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్తీ కల్లు కూడా డ్రగ్స్ లో భాగమేనని, ప్రజలు ఇలాంటి కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం నుండి అదృశ్యమైన విద్యార్థులు దొరకడంతో ఊపిరి పీల్చుకున్న పేరెంట్స్



బీర్కూర్ ప్రజా జ్యోతి బీర్కూర్ 08 బీర్కూర్ మహాత్మ జ్యోతిబా పులే గురుకులం నుండి ఇద్దరు విద్యార్థులు సోమవారం అదృశ్యమై మంగళవారం ఉదయం 11 గంటలకు కృష్ణాపూర్ లో చుట్టాల వద్ద ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని తీసుకవచ్చి గురుకులం ప్రిన్సిపాల్ శివ కు అప్ప చెప్పినట్లు తెలిపారు ఈ విషయమై మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ శివ కు వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించాలన్నదే మా ధ్యేయమని కొన్ని సార్లు విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో ఉండి మందలించక తప్పదని అన్నారు. కొన్ని కారణాల వలన ఈ విద్యార్థులు మొబైల్ ఇంస్టాగ్రామ్ కు ఆకర్షితులై వేరే విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని పేరెంట్స్ నుంచి కంప్లైంట్ రావడంతో, ఈ విద్యార్థులను కౌన్సెలింగ్ నిమిత్తం పిలవడంతో మా ఉపాధ్యాయులకు గాని వాచ్మెన్ కు గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా.. పారిపోయారని తెలిపారు. ఈ రోజు ఉదయం కిస్టాపూర్ గ్రామములో చుట్టాల ఇంటి వద్ద ఉన్నారని సమాచారం తెలియడంతో, బీర్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ద్వారా తీసుకురావడం జరిగింది అన్నారు.

## చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఉపాధ్యాయులు ముందుకు రావాలి

– తాడ్వాయి మండల ఎంఈఓ రామస్వామి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 8. తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను మండల ఎంఈఓ రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం,అంబేద్కర్ యువజన సంఘాలు,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం కావడం వలన తలసేమియా చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో చిన్నారులు ఎవరు ఇబ్బందులకు గురవుతున్నారని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## కల్తీ కళ్ళు తయారుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

– వ్యవసాయ సలహాదారు పోచారం





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 08. కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు ఏప్రిల్ 07 తేదీ సోమవారం రోజు నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన పోచారం ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి , ఆసుపత్రి సూపరిండెంట్ %ఱ=% శ్రీమతి విజయలక్ష్మి , ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల ,,బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఎక్సైజ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మీడియా సమావేశంలో పోచారం మాట్లాడుతూ.. నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో నిన్న కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురయ్యారు. వారిని ఎక్సైజ్, రెవెన్యూ,పోలీసు అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో బాన్సువాడ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ %ఱ=% విజయలక్ష్మి మరియు సిబ్బంది వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందించారు. అస్వస్థతకు గురైన దాదాపు 60 మందికి ఎవరికి ప్రాణాపాయం లేదు, కొంత మంది క్షతగాత్రులను వైద్య అవసర నిమిత్తం నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఆసుపత్రులకు తరలించారు. ఎటువంటి ఒత్తిడులకు లోనవ్వకుండా కల్తీ కల్లు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశించారు.

## సంపన్నులతో సమానంగా పేదలకు సన్నబియ్యం పథకం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 8. సంపన్నులతో సమానంగా పేదలకు సన్న బియ్యం ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పెద్ద గుజ్జార్ తాండా లో బానోత్ సోఫీ, వినోద్ ఇంట్లో కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సన్నబియ్యం పథకం క్రింద పేద కుటుంబాలకు కూడా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో అర్హత గల ప్రతీ ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. సన్న బియ్యం అన్నం ఎలా ఉంది, కుటుంబం లోని వ్యక్తుల సంఖ్య, ప్రతీ నెల ఎన్ని కిలోలు వస్తున్నవి అని అడిగి తెలుసుకున్నారు. బానోత్ వినోద్ మాట్లాడుతూ ప్రతి నెల 30 కిలోలు వస్తున్నవని, గతంలో దొడ్డు బియ్యం వస్తే ఎవరం కూడా తినేవాళ్ళం కాదని, సన్నబియ్యంతో కుటుంబం లోని ప్రతీ ఒక్కరం తింటున్నాం అని తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ , ఇతర అధికారులు భోజనం చేశారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల చదువు, వ్యవసాయ పనులు, రాబడి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తనకు బోర్ వెల్ మంజూరుకు సమస్య ఏర్పడిందని సమస్య పరిష్కరించాలని బానోత్ వినోద్ కలెక్టర్ ను కోరారు. సమస్య పరిష్కరించాలని ఆర్డీఓ ను కలెక్టర్ సూచించారు. మండలంలో రేషన్ కార్డుల సర్వే పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, మండల పరిషత్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో 50 ఎకరాల్లో సాంకేతిక వై- హాబ్ ఏర్పాటుకు కృషి

– ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు – ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా 17వ వార్షికోత్సవ వేడుకలు – డిగ్రీ కళాశాలలో డ్రైనేజీ నిర్మాణం కొరకు 30 లక్షలు మంజూరు





ఎల్లారెడ్డి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిలో 50 ఎకరాల్లో సాంకేతిక కేంద్రం వై -హాబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17 వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలు రాణించినప్పుడే భవిష్యత్తులో ఎలాంటి సంఘటనైనా ధైర్యంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే గురువుల పట్ల అంకితభావం ఉండాలన్నారు. తల్లిదండ్రులను ప్రేమించాలని నిబద్ధతతో శ్రద్ధగా చదవాలన్నారు. అనంతరం కళాశాలలో ఉన్న పలు సమస్యలను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కళాశాలలో డ్రైనేజ్ సమస్య ఉండడంతో 30 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఎల్లారెడ్డి ప్రాంతంలో 50 ఎకరాల్లో వై హాబ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని ఈ విషయాన్ని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించడం జరిగిందని తెలిపారు. కళాశాల భూమిని అన్యక్రాంతం కాకుండా చూస్తానని సూచించారు. అనంతరం కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ముత్యపు దర్శన్ సొంత ఖర్చులతో స్వాగత తోరణం కట్టిస్తానని తెలిపారు. దీంతో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు కేరింతలతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు, సీఐ రవీందర్ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, అధ్యాపకులు శంకరయ్య, సిద్దు, చంద్రకాంత్, సంతోష్, గంగారెడ్డి, శశిధర్, అరుణ్ కుమార్, గోదావరి, రాణి,సంగీత, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





రామారెడ్డి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక పిఎసిఎస్ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ప్రారంభించారు. చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ రైతులు వారి ధాన్యాన్ని నాణ్యత పరిమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అదేవిధంగా ధాన్యం మైచర్ వచ్చే విధంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలని అన్నారు.పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఇస్తున్న మద్దతు ధర మీపొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లు కొనుగోలు చేసి రైతులకు ఆసరా గా నిలుస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే పిఎసిఎస్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని సదాశివరెడ్డి అన్నారు. చైర్మన్ సదాశివరెడ్డి, వైస్ చైర్మన్ అమ్ములపశు పతి, రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, లేగల మైపాల్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గురజాల నారాయణరెడ్డి, శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డైరెక్టర్ గొల్లపల్లి లక్ష్మా గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు అంజమ్మ, సీనియర్ నాయకులు ప్రవీణ్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్ , పిఎసిఎస్ చైర్మన్ కడెం బైరయ్య,కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, లింగాల శంకర్ గౌడ్, దండ బోయిన రవి, సీనియర్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెూంగార్డు మృతి



బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి 08 బాన్సువాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సాయిలు(55) గుండెపోటుతో మృతిచెందాడు. సోమవారం విధులు నిర్వహించి స్వగ్రామం దేశాయిపేట్ లో ఇంటికి వెల్లిన తర్వాత ఒక్కసారిగా ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. చికత్స పొందుతూ మృతి చెందారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 8. జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిట్లంలో హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు



పిట్లం ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి పిట్లం మండల కేంద్రంలో తెలుగు సినీనటి ప్రముఖ హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఓ వీర అభిమాని అంజి హాస్పిటల్, బస్టాండ్ ఆవరణలో ఉన్న వారందరికీ పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లను అందజేశాడు. ఈ సందర్భంగా వీరాభిమాని మాట్లాడారు.. అల్లు అర్జున్ జన్మదిన సందర్భంగా పళ్ళు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వారితో పాటు లక్ష్మణ్, భూమేష్, లక్ష్మణ్ ప్రకాష్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరం



రామారెడ్డి ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మంగళవారం మండల విద్యాధికారి ఆనంద్ రావు, ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యాధికారి వెంకటస్వామి,దివ్యాంగ విద్యార్థులకు వారి ఆరోగ్యం మెరుగుపడేలా ఫిజియోథెరపీని నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామం చేయించాలని సూచనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ రాజు, లక్ష్మణ్, ఐఈఅర్ పి .సృజన, సిఆర్ పి. మహముద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్



రెంజల్, ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి ): రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రెంజల్, సాటాపూర్, బోర్గం, తాడిబిలోలి గ్రామాలలో జై భీమ్, జై బాపూ,జై సంవిధన్ అనే నినాదంతో ముందడుగు వేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్, గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, సుమన్,మండల నాయకులు జావిదోద్దిన్,నాగభూషన్ రెడ్డి,సాయిరెడ్డి, సాయిబాబా గౌడ్, ధనుంజయ, రాములు, రాజు, కార్తీక్, కిరణ్, రాంచందర్, శ్రీకాంత్, రమేష్, ఇందిరా,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

నంగునూరు ( ప్రజా జ్యోతి)

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి తర్వాత వచ్చే ఏకాదశి రోజు నుంచి అరు శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవాలను నిర్వహిస్తారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అనంతరం అక్కడినుండి వచ్చిన తలంబ్రాలతో ఏకాదశి రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అయిన ఏకాదశి రోజు సీతారామచంద్రస్వామి కళ్యాణం



నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే మంగళవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం ఉదయం విశ్వక్సేనుడి ఆరాధనతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవాచనం, రక్షాబంధనం కార్యక్రమాలు నిర్వహించారు. పుట్ట బంగారం తెచ్చి, అంకురారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం కార్యక్రమం అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వేదోక్తంగా నిర్వహించారు. అంతకుముందు భద్రాచలం నుంచి తీసుకువచ్చిన తలంబ్రాలను, ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించి ఆలయంలోని కళ్యాణ మంటపానికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సందర్భంగా మహిళలు శ్రీసీతారామచంద్రులకు ఒడి బియ్యం సమర్పించారు. కళ్యాణం అనంతరం నిత్య హవనం, బలిహరణం నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయక స్వామి రథోత్సవం

జగదేవపూర్:ఏప్రిల్ 08(ప్రజాజ్యోతి)

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన జగదేవపూర్ లో శ్రీ రంగనాయకుల స్వామి ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించారు. ఉ





త్సాహోల్లో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవం పట్టణంలో పురవీధులను గుండ పట్టణంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు భక్తులు తీసుకున్నారు. రథోత్సవాన్ని ముందుకు లాగడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రవి, నరసింహులు, శ్రీహరి, మహేష్, స్వామి, ఆర్యవైశ్య మండల కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం అమ్మండి.. మద్దతు ధర పొందండి

- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

జగదేవపూర్:ఏప్రిల్08(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పీఏసిఎస్ ఆధ్వర్యంలో వట్టిపల్లి, మాందాపూర్, జగదేవపూర్ గ్రామాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు రజిత రాజిరెడ్డి, బిక్షపతి, లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు నాగరాజు, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, మహేష్ రామ్, సుధాకర్, రమేష్, సీఈఓ రాములు తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి - బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

జగదేవపూర్:ఏప్రిల్08(ప్రజాజ్యోతి)

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండాపూర్, గొల్లపల్లి, బీజీ వెంకటాపూర్ గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. గాంధీ, అంబేద్కర్ నింపిన స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. అన్ని వర్గాలు ఐకమత్యంగా ఉండాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చారని గ్రామంలో యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. దౌలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ బిఆర్ఎస్ కు చెందిన పది మంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కొండపోచమ్మ



మాజీ చైర్మన్ మల్లేశం, మాజీ ప్రజా ప్రతినిధులు మహేష్ యాదవ్, మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మంజుల రమేష్, నాయకులు వెంకటస్వామి, నరేష్, రాజు, మునీర్ ,నరసింహారెడ్డి, వెంకటేశం, సుధాకర్, ఐలయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపి

చిన్నకోడూర్ ,ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):

గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్ని మండల



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాదయాత్ర కు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు . మండల పరిధిలో గత ఐదు రోజులుగా ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర గాడిచర్లపల్లి, చౌదారం, మేడిపల్లి గ్రామాలు కలియతిరిగి .రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ. సాగిపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చందు, శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు సింగరాల రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, జగన్,నాయకులు శేషు, వేణు, రాకేష్, ఉడుత నాగరాజు,రాజు, భాస్కర్, రాజు, గణేష్,ఎల్లారెడ్డి, హరిబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

సిద్ధిపేట ( ప్రజా జ్యోతి)

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరి కృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మంగళవారం 38 17 18 వార్డులలో వాడి ఇంచార్జ్ భైరి నాగమణి భైరీ ప్రవీణ్ సీతా బాలుపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా




కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, మార్కసతీష్ గౌడ్ గంప మహేందర్ సాకి ఆనంద్ ముద్దం లక్ష్మీ పూజల గోపి శబుద్దీన్ సతీష్ నజ్జు వహీద్ ఖాన్ అర్షాద్ దయాజుద్దీన్ రాషాడ్. సాయి ప్రతాప్ రాకేష్ అరవింద్ సంతోష రజిని సన రేణుక భవాని నాయకులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి

హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా జ్యోతి రామయంపేట ఏప్రిల్ 8 :

గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట పరిధిలో దామరచెరువు గ్రామంలో కలెక్టర్ గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు., అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించిన కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల , మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలనుఅడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు,సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అన్నదానం నిర్వహించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు

రాయపోల్ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి

రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేద పండితులతో అంగరంగ వైభవంగా మంగళవారం వేద మంత్రోత్సవాలతో హోమ కార్యక్రమాన్ని నిర్వహించగా దాదాపు 60 మంది జతలు పాల్గొన్నారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందని అన్నారు అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ దంపతులు మరియు సిద్దంకి ప్రభాకర్ రెడ్డి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి సంవత్సరం టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమం



నిర్వహిస్తామని అన్నారు అంతా కలిసిమెలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామ దేవత అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి అనుగ్రహం, ఆశీర్వాదం గ్రామ ప్రజల మీద ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ దంపతులు, సిద్దంకి ప్రభాకర్ రెడ్డి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులకు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ కుమార్

జగదేవపూర్:ఏప్రిల్08(ప్రజాజ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యూత్ నాయకులు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా అన్నారు. మంగళవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువకులకు రాయితీతో కూడిన



రుణాలను అందించడం జరుగుతుందన్నారు. రూ. 50,000 వేల నుండి నాలుగు లక్షల వరకు రుణాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. చదువుకున్న యువత ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 14 వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని యువత మీసేవ కేంద్రాల్లో, కంప్యూటర్ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని యువకులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి

నంగునూరు (ప్రజా జ్యోతి )

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకుని పేదలపై భారాన్ని తగ్గించాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీని అన్ని కుటుంబాలకు వర్తింప చేయడం లేదని అన్నారు. సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ప్రజలంతా సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు వరం

రాయపోల్ ఎప్రిల్ 08 ప్రజా జ్యోతి

యాసంగిలో రైతులు వారి సాగుచేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు దౌల్తాబాద్ సొసైటీ ద్వారా దొమ్మాటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సహకార సంఘం కార్యదర్శి మల్లేశం. గ్రామ మాజీ సర్పంచ్ పూజిత వెంకటరెడ్డి. సహకార సంఘం డైరెక్టర్ పంజాల మల్లేశం గౌడ్.



తదితరు కలిసి తరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పరిధాన్యాన్ని నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని వారు పేర్కొన్నారు. దళాలను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం గ్రామ గ్రామాన ఐకెపి సెంటర్ల ద్వారా కోనుగొలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. మొదటి దశ వేసిన వరి కోతలు కోతదశకు వచయని రైతులు వెంటనే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ 500 బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు షబ్బీర్. కనుకయ్య. స్వామి. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాసిం. బొగ్రోళ్ళ స్వామి. ఈరన్న గారి శంకర్. రాజు. రాములు. శ్రీనివాస్ రెడ్డి. నగ్రా ఎల్లయ్య. గొల్ల మహేష్. కరుణాకర్. మల్లేశం. బుధయ్య. స్వామి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

నంగునూరు( ప్రజా జ్యోతి )

వేసవి కాలం దృష్ట్యా గ్రామీణ ఉపాధి హామీ కూలీ పనులను మంగళవారం రోజు వారీగా ఎండల తీవ్రత పెరుగక ముందే ఉదయాన్నే కూలీ పనులను పూర్తి చేసేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈజీఎస్ ఇంచార్జ్ శ్రీనివాస్ తెలిపారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఈజీఎస్ ఇంచార్జ్ ఈసీ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ఎండలు విపరీతం అవుతున్న నేపథ్యంలో కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఉదయం పది గంటల సమయం లోపే పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఉపాధి కూలీలకు కనీస కూలీ మూడు వందల రూపాయల వరకు అందించడం జరుగుతుందని, అందుకు నిర్దేశించిన కొలత ప్రకారం పనులు చేసిన వారికి మూడు వందల రూపాయల కూలీ డబ్బులు అందుతాయని తెలియజేశారు. ఉపాధి పనులు చేసే సమయంలో కూలీలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పుర్ర రత్నం, ఉపాధి హామీ కూలీలు నర్సింలు, శంకరయ్య, రమాదేవి, లలిత, పద్మ, మంజూల, లక్ష్మి తో పాటు పలువురు కూలీలు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు పులిగోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ 45'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనగా వారికి డివిజన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. వివేకానంద నగర్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు సాయి చంద్ బిజెపి జెండాను ఆవిష్కరించగా డివిజన్ నాయకులు కార్యకర్తలు అందరూ భారత్ మాతాకీ జై ! బిజెపి జిందాబాద్ ! అని జయ జయ నినాదాలు చేశారు. అనంతరం ఆనాడు పార్టీ కోసం అమరులైన నాయకులను, కార్యకర్తలను వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు. పార్టీ కోసం అనుక్షణం కష్టపడే కార్యకర్తలు పార్టీ దృష్టిలో ఉంటారని, వారికి సరైన సమయంలో మంచి సముచిత స్థానం కల్పిస్తారని తొందరపాటు నిర్ణయాలు మంచివి కావని తెలియజేస్తూ, ఉచిత వ్యాక్సిన్, ఐదు సంవత్సరాలు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితరేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేనని, రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీని రోజు రోజుకు ఆదరిస్తున్నారని దానికి ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను కైవసం చేసుకోవడం అని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వివేకానంద నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ ఆజాద్ జేఏసీ చైర్మన్ బత్తుల సిద్దేశ్వరకి సంఘీభావం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** డిల్లీలో ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ ఆజాద్ జెఏసి చైర్మన్ బత్తుల సిద్దేశ్వరకి సంఘీభావం తెలుపుతూ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో అల్లా రామకృష్ణ అధ్వర్యంలో బిసీ సంఘాల నాయకులు మెకపోతుల నరేందర్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, సామాజికవేత్త విప్లవ నాయకులు గడ్డం మెహన్ రెడ్డి, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలగారి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల రాం నర్సయ్య, విప్లవ నాయకులు మూర్తి, పర్వతాల సతీష్ కుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అట్టడుగు వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో ఈనెల 27వ తేదీన జరగబోవు బీఆర్ఎస్ బహిరంగ సభకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వల్ల అట్టడుగు వర్గాల నుంచి ఉన్నత స్థాయి వర్గాల వరకు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి ఒక్కరికి తెలిసేలా ఎండగట్టాలని, నేడు చిరు వ్యాపారస్తులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే వారు కూడా ఎంతో సతమతమవు ఉన్నారని అన్నారు. ఈనెల 27వ తేదీన జరుగు పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు ప్రజలను స్వచ్ఛందంగా విచ్చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దము నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము‌శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్ది పాల్గొన్నారు.

## ఎన్ని కష్టాలు వచ్చినా చదువుకు దూరం కావొద్దు..

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సంపక్తి భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న పున్నారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యకు చాలా ప్రాధాన్య తేవడం జరుగుతుందని తెలియజేయడమైనది. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని కూడా ప్రారంభించబోతున్నామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతకుముందే తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లాల్ మొహమ్మద్ , మరలింగ పవన్ , హర్భజన్ సింగ్,అన్వర్ సాయి కాంత్, సందీప్ పాల్గొన్నారు.

## కొంపల్లిలో నూతన పాజిటివ్ హాస్పిటల్ ప్రారంభం

- కాంగ్రెస్ నేత నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి లోని కొంపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పాజిటివ్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఉజ్మా శాకీర్, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి కలిసి పాల్గొన్న జటీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,గోపాల్ రెడ్డి,శ్రీనివాస్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జైల్ భరో ఆందోళన్‌ను విజయవంతం చేద్దాం..

- పాత్లావత్ గట్ట్యా నాయక్ బిఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు
- గోవింద్ నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**పరిగి, ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి) :** భారత్ ముక్తి మోర్చా, జాతీయ ముస్లిం మోర్చా, జాతీయ బీసీ పిచడా వర్గ్ మోర్చా ఆధ్వర్యంలో మన్యావర్ వామన్ మేశ్రం పిలుపు మేరకు నేడు జైల్ భరో ఆందోళన్ నిర్వహిస్తున్నట్లు పాత్లావత్ గట్ట్యా నాయక్, గోవింద్ నాయక్ తెలిపారు. దేశంలో అన్ని సామజిక ప్రజా సంఘాలను కలుపుకొని జైల్ భరో ఆందోళన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని, దేశంలో కులాదరిత జనాభా లెక్కలు చెయ్యాలి బీసీ లకు 52% రిజర్వేషన్ ఇవ్వాలి మండల్ కమిషన్ రిపోర్ట్ ను అమలు చెయ్యాలని, ఈవీఎం మిషన్లు బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వాహించాలని ఈవీఎం ద్వారా పరదర్శకమైన ఎన్నికలు జరుగవని సుప్రీం కోర్టు 8 అక్టోబర్ 2013 న చెప్పిందని తెలుపుతూ మంగళవారం పాత్లావత్ గట్ట్యా నాయక్ బిఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ సోదరుల వక్ఫ్ బోర్డు ఆమెండ్మెంట్ బిల్ ను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని, ఈ బిల్ రాజ్యాంగం లోని ఆర్టికల్ 14, 25 నుండి 30 వరకు రాజ్యాంగ వ్యతిరేకమైనదని కావున ఈ బిల్లు ను ఉపాసంహరించుకోవాలని అన్నారు. బీహార్ లోని భోధ్ గయా లోని బుద్ధ విహార్లో బ్రాహ్మణ ముక్త్ విహార్ బౌద్ధ బిక్షలే విహార్లో ఉండాలని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అనుచితంగా వ్యాఖ్యలు చేసినందుకు వ్యతిరేకంగా ఈ జైల్ భరో ఆందోళన్ చేస్తున్నామని, కావున ఈ కార్యక్రమం లో అన్ని సామజిక ప్రజా సంఘాలు, మేధావులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్ర బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రకు మంచి స్పందన

◆ వారం పాటు యాత్ర కొనసాగుతుంది ◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప





**తాండూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** దేశ స్వతంత్రంలో కీలక భూమి పోషించిన మహనీయుల ఆత్మ గౌరవం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప పేర్కొన్నారు. తాండూర్ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప నేతృతంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తాండూర్ మండలంలోని చెన్గెస్పూర్, ఎల్మకన్య, చెంగోల్, చింతామణిపట్నం, పార్వతా పూర్ గ్రామాలల్లో పాదయాత్ర ద్వారా నినాదాలు చేస్తూ మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించామని చెప్పారు. ఇట్టి యాత్ర మరో వారం రోజులు పాటు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ తాండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాంచంద్ర రెడ్డి,గౌడి రాము, పండరి, జగదీశ్, చరన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

- కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్
- మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్





**బషీరాబాద్ ఏప్రిల్ 08 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల ప్రకారంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో నీళ్లపల్లి ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రావ్, మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇట్టి కార్యక్రమం పాదయాత్రతో ఇస్మాయిల్ పూర్, నీళ్లపల్లి, జలాల్ పూర్, మర్పల్లి ,పర్వతపల్లి గ్రామాలలో జై బాపు , జై భీమ్, జై సంవిదన్, జై రాహుల్ గాంధీ, జై సోనియాగాంధీ అంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలతో పాదయాత్ర చేసుకుంటూ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగం గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది,ఈ సందర్భంలో వీరు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహుడు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, అనిల్ కుమార్ గౌడ్, రాము నాయక్, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత రచించినటువంటి రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బిజెపి చెప్పడం జరుగుతుంది ఇట్టి విషయంపైనే మండలంలో వారం రోజులపాటు ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదని అన్నారు. జై బాపు జై భీమ్, జై సంవిధాన్ గ్రామాలలో క్షేత్రస్థాయిలో బలంగా తీసుకు వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో బీసీ కులగలన, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో సామాజిక వర్గానికి ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించినందువలన 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రావడం జరిగింది అటువంటి హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మారుస్తామని మాట ఎంతవరకు సమంజసం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు బస్సు ఫ్రీ, ఉచిత విద్యుత్ , రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ డైరెక్టర్ నరేష్, మోహన్, మాజీ ఎంపీటీసీరాజు,శ్రీనివాస్ రెడ్డి, పీకే శ్రీనివాస్, రికార్డ్ టీచర్ నర్సిరెడ్డి, ఖాసిరెడ్డి, నర్సింలు, నరేందర్ , మంజునాథ్ ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్దిదారూని ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

- సన్న బియ్యంతో పేదల జీవితాల్లో చిరు నవ్వులు
- సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు మేలు
- సన్న బియ్యం పేదలకు వరం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** సన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళ వారం సంగారెడ్డి పట్టణం లోని 3వ వార్డులో మంగలి కిట్టు,స్వప్న ల ఇంటి వద్ద కిట్టు కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేశారు. కిట్టు కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీతో మా కుటుంబం సంతోషంగా ఉందని కిట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపు నిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. భోజనం అనంతరం రేషన్ షాపును పరిశీలించి, సన్న బియ్యం పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 846 రేషన్ షాపులకు గాను 3లక్షల,78 వేల728 రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 7999 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేకరీ సైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నారని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుస్వయంగా కలెక్టరు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకులంలో ఉద్యోగాల భర్తీకి ఆహ్వానం


- అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- పాఠశాల ప్రిన్సిపల్ పి.విజయ



**తాండూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ సమీపంలోని తెలంగాణ గిరిజన వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి విజయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు కంప్యూటర్ సర్టిఫికెట్ కల్గి ఉన్న మహిళ అభ్యర్థి జూనియర్ అసిస్టెంట్, డాటా ఎంట్రీ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే పదవ తరగతి పూర్తి చేసిన మహిళా అభ్యర్థి పాటశాలలో సబార్డినేట్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 15లోపు హైదరాబాద్,రాజేంద్రనగర్ లోని ప్రధాన కార్యాలయంలో నేరుగా వెళ్లి ఒరిజినల్ సర్టిఫికెట్స్ లను సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఈ క్రింద తెలిపిన సెల్ నెంబర్ 7382931496ను సంప్రదించాలని ఆమె కోరారు.

## ఘనంగా విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ పదవి విరమణ వేడుకలు

- మధుసూదన్ రావు సేవలు నేటి సమాజానికి ఆదర్శనీయం
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్




**తాండూర్ ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి :** ఒక ఉన్నత స్థాయి అధికారిగా ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందడం బాధాకర మని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా మం గళవారం రోజు తాండూర్ పట్ట ణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో మధుసూదన్ రావు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన పదవి విరమణ ఆత్మీయ అభినందన సత్కారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం పదవి విరమణ పొందిన మధుసూదన్ రావు దంపతులిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించినప్పటికీ పదవి విరమణ పొందడం సాదారణమైన విషయం అయినప్పటికీ ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించి నేడు ఒక మంచి ఉద్యోగిగా పదవి విరమణ పొందడం సంతోషక రమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరణం పురుషోత్తం రావ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజలను హింసిస్తున్న బిజెపి

- సిపిఐ, ఎన్ ఎఫ్ ఐ డబ్లు నాయకులు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నిన్న గ్యాస్ సిలిండర్ ధర పైన 50 రూపాయలు అలాగే పెట్రోల్ డీజిల్ పైన రెండు రూపాయల ట్యాక్స్ ను పెంచడానికి నిరసిస్తూ నేడు సిపిఐ మరియు మహిళా సమైక్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట అవుట్ పోస్ట్ వద్ద గ్యాస్ సిలిండర్తో నిరసన నిర్వహించి నరేంద్ర మోడీ ఫోటోను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ వ్యాప్తంగా చమరు ధరలు, గ్యాస్ ధరలు తగ్గుతుంటే ఇక్కడి బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్యాస్ సిలిండర్ పైన పెట్రోల్ డీజిల్ పైన ధరలు ఎందుకు పెంచాల్సి వస్తుందో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో బ్యారెల్ ధర 120 రూపాయలు ఉన్నప్పుడు లీటర్ పెట్రోల్ కి 65 ఉండేదని నేడు అదే చమరు బ్యారెల్ ధర 60 రూపాయలు ఉంటే పెట్రోల్ డీజిల్ ధరలు 100 రూపాయలు పైబడి ఉన్నాయని, నరేంద్ర మోడీ ధరలు తగ్గిస్తానని చెప్పి ఎన్నికల్లో గెలిచి మాట తప్పి ధరలను పెంచుకుంటూ పోతున్నాడని బిజెపి ప్రభుత్వం అంటేనే సామాన్య ప్రజల పైన ధరలు పెంచి వారిని తిండికి, విద్యకు దూరం చేసి ఉత్తర భారత దేశ వ్యాపారస్తులకు లక్షల కోట్లు కట్టబెట్టే పార్టీ బిజెపి అని, ఈ సమస్యలను ప్రజలు చర్చించకుండా చేయడానికి దేవుడి పేరుతో,మతం పేరు తో రాజకీయం చేస్తూ అసలైన సమస్య నుండి దారి మళ్ళిస్తుంటారని కావున ప్రజలు బిజెపి హాయంలో ఉన్న ధరలను, కమ్యూనిస్టులు మద్దతుగా ఉన్న యూపీఏ ప్రభుత్వంలో ఉన్న ధరలను బేరిజు వేసుకొని ఎవరు ప్రజల కోసం పని చేస్తారో ఆలోచించాలని కోరారు. నిత్యవసర ధరలు పెరగడం వల్ల ఈ దేశంలో 80 శాతం ఉన్న హిందువులు కూడా ఇబ్బంది పడుతున్నారని హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి తన రాజకీయాల కోసమే హిందూ అనే పదాన్ని వాడుకుంటున్నది తప్పించి హిందూ ప్రజలకు మోసం చేస్తున్నటువంటి ఏకైక పార్టీ బిజెపిని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని బిజెపి ధరలు తగ్గించకపోతే రానున్న కాలంలో బిజెపిని గద్దె దించే పరిస్థితి ఏర్పడుతుందని కావున వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. జాతీయ మహిళా సమైక్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ) జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ ఇప్పటికే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మళ్లీ బిజెపి ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా నష్టమని కావున పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలను చైతన్యవంతం చేసి పెరిగిన ధరలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రాములు, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మహిళా సమైక్య నాయకురాలు జయమ్మ, ప్రమీల, కావ్య, సిపిఐ నాయకులు ఇమామ్, బాలరాజు, ప్రభాకర్, వెంకటాచారి, నరసింహ, బిక్షపతి, యువజన నాయకులు జంబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల టౌన్,ఏప్రిల్08, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో



మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించి,శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు,అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ఉపాధ్యక్షులు సిరిపురం మహేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, జాయింట్ సెక్రెటరీ నరసయ్య, కోశాధికారి ప్రదీప్ కుమార్,లైబ్రరీ సెక్రెటరీ మానాలవెంకటరమణ ,మహిళ రిప్రెజెంటేటివ్ పడాల రాధ, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీ సురేష్,మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్,ఎర్ర నర్సయ్య,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అర్బన్,ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి)
జగిత్యాల మండలం అంతర్గాం గ్రామంలో మంజునాథ మహిళ సమాఖ్య సేర్ఫ్ ఆధ్వర్యంలో 2024-25 యాసంగి వరి ధాన్యం





కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకంలో కోల సంజీవ్ లబ్ధిదారుని గృహంలో వారి కుటుంబ సభ్యులతో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సహపంక్తి భోజనం చేసినారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, ఎమ్మెర్వో శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ఏడిఏ తిరుపతి నాయక్, ఏపిఎమ్ గంగాదర్,ప్రజా ప్రతినిదులు,నాయకులు,గ్రామస్తులు, రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (ఏప్రిల్ 08)ప్రజా జ్యోతి :
మంగళవారం రోజు జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని స్థానిక శాసనసభ్యులు-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు.
వీరికి దేవస్థానం పక్షాన స్వాగతం పలికిన పిదప దేవస్థానం అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చినారు. తదుపరి శ్రీ స్వామివారి శేష



వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండల సభ్యులు, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన కమ్యూనిటీ కో-ఆర్డినేటర్

జమ్మికుంట, ఏప్రిల్08( ప్రజాజ్యోతి ):



జమ్మికుంట పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ సురేష్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మండలానికి వీవోఏ స్వప్న తన జీతం డబ్బులు ఇవ్వాలని సురేష్ ని కోరగా, 10వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆమె ఏసీబీ అధికారులకు సమాచారం అందించింది. మంగళవారం సురేష్ కి డబ్బులు ఇస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతోసామాన్య కుటుంభం వండిన భోజనాన్ని తిన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి(ఏప్రిల్ 08)ప్రజా జ్యోతి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ



పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్దిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.అనంతరం గంగాపూర్ గ్రామంలోనీ సామాన్య కుటుంబానికి చెందిన రెంటెం మల్లయ్య నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని మండల నాయకులతో కలిసి తిని మల్లయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి ఆర్



ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని,ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత ఆర్ టీ సి బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష ఇంకా ఉందనడానికి ఈ సంఘటనే సాక్ష్యం

### మహనీయుడు అంబేడ్కర్ విగ్రహానికి అడ్డుపడుతున్న మూరులు.

### విగ్రహ స్థలం పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడిన అధికారులు ఎమ్మార్పిస్ నాయకులు

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో మహనీయుడు భారత రత్న డా.



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ఎస్సీ మాదిగ వర్గం వారు గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో గద్దె నిర్మించారు. కాగా బీసీ వర్గానికి చెందిన కొందరు కుల వివక్ష చూపుతూ దురహంకారంతో విగ్రహం పెట్టనివ్వమని అడ్డ పడ్డారు. ఈ విషయమై గ్రామస్థులు దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పలుమార్లు పోలిస్ స్టేషన్ లో, ప్రజావాణిలో కూడ అధికారులకు పిర్యాదు చేశారు. అయినప్పటికీ విగ్రహ ఏర్పాటుకు అడ్డు పడుతూనే ఉన్నారు. మంగళవారం బీర్పూర్ ఎస్సై కుమాస్వామి, స్థానిక ఎంపీడీఓ, ఎంఆర్వోల సమక్షంలో గ్రామ పంచాయితీ ఆవరణలో సమావేశం నిర్వహించి ఇరు వర్గాలకు అవగాహన కల్పించి సమస్య తీర్చేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా జగిత్యాల




జిల్లా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు, జర్నలిస్టులు హాజరై విగ్రహ ఏర్పాటు స్థలం పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. అంబేద్కర్ కేవలం దళితులకే కాదు బీసీ వర్గానికి ఏం చేశాడో అందరూ తెలుసుకోవాలని సూచించారు. అంబేద్కర్ అందరి వాడు ప్రపంచ మేధావి భారతరత్నగా పేరు గాంచిన ఆయన గొప్ప తనం తెలియక అవగాహన లోపంతో ఇలా మూర ంగా అడ్డు పడుతున్నారని గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు అన్ని విధాలా మేము అండగా ఉంటామని తెలిపారు. అధికారులు ఎంత చెప్పినా బీసీ వర్గంలోని కొందరు వినకపోవడంతో పై అధికారుల సూచనాల మేరకు తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని తిరిగి అధికారులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుమాల గంగారాం, బెజ్జంకి సతీష్, సంగేపు ముత్తు, బోనగిరి కిషన్, పోడేటి సునీల్, జర్నలిస్టులు గొడిసెల రమేష్, మల్యాల సతీష్ కుమార్ మరియు గ్రామ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయలకతీతంగా...చొప్పదండి అభివృద్ధి

- ఎన్నికలవరకే రాజకీయం..మిగతా ఐదేండ్లు పార్టీలకతీతంగా అభివృద్ధిపై దృష్టి
- కలిసుంటే అభివృద్ధి సాధ్యం
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి
- నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు
- అభివృద్ధి పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):
చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అందంగా,ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రాజకీయలకతీతంగా






పనిచేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.అందులో భాగంగా రూ.3కోట్ల 47లక్షల 50 వేల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్,ఎంపీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి గాంధీ విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డు,వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది.ముందుగా పూడూర్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించి,మండల కేంద్రంలో అంబేద్కర్,శివాజీల విగ్రహానికి పూలమాలలు వేసి రోడ్డు షో నిర్వహించారు.తదనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ చాలా రోజులుగా కొడిమ్యాల ప్రజల ఎదురుచూస్తున్న చిరకాల కోరికను నెరవేర్చడం జరిగిందని,రాజకీయాలకతీతంగా కలిసుంటే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమౌతుందో చూపెట్టే ప్రయత్నం చేస్తున్నామని,రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అందంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పరస్పర సహకారంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అమలు పరచడం జరుతుందని,కేవలం ఎన్నికలప్పుడే రాజకీయం మాట్లాడతామని,మిగతా ఐదేండ్లు పార్టీలకతీతంగా,రాజకీయలకతీతంగా అభివృద్ధి పైనే దృష్టి పెడతామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో రాజీపడకూడదని చెప్పారని అన్నారు. బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధిలో బాగస్వాములవుతున్నారని,సంవత్సర కాలంలోనే మండలంతో పాటు మిగతా ఐదు మండలంలో ఎక్కడ రాజీపడకుండా ఏ అవసరం ఉన్న నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నామని భవిష్యత్తులో చొప్పదండి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కంకణం కట్టుకున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,తహశీల్దార్ రమేష్, ఎంపీడీఓ స్వరూప,పంచాయితీ రాజ్ డిఈ చంద్రశేఖర్,ఏఈ చంద్రశేఖర్,చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్,ప్యాక్స్ ఛైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ ఛైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి,కొడిమ్యాల మాజీ సర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి,రేకులపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -08 :జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని డి.ఎం.అండ్ హెచ్. ఓ. డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద వివిధ ఆసుపత్రులలో పని చేయుటకు గైనకాలజిస్ట్ (1) , అనస్థటిస్ట్ (1) , సైక్రియాటిస్ట్ (1) స్టాఫ్ నర్స్ (14) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతి పై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ధరఖాస్తు ఫారమ్, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్సైట్ %షష.జూవసఋఝఝశ్రీశ్రీ్ఞ.వశ్రీఖఅస్త్రుఱ.స్త్రశీజ.ఱఅ% నందు ప్రదర్శించడం జరిగిందని, ఆ వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆ ప్రకటనలో తెలిపారు.



## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వేసవిలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా చర్యలు
- కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా చీకటి ప్రదేశం లేకుండా చర్యలు తీసుకోవాలి
- ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్-08:
కార్పోరేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.



మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేస్తూ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.
వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా చీకటి ప్రదేశం ఉండకుండా చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం ప్లాస్టిక్ ఉ ండకుండా రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ కింద 25 శాతం ఫీజు రాయితీ గడువు ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించిందని, దీనిని సంబంధిత ప్రజలు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద ఆమోదం పొందిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ ఏప్రిల్ 30 లోపు రుసుము చెల్లించి 25 శాతం రాతి పొందేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ కార్పొరేషన్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలి

- జనవరి 1,2026 నాటికి నూతనంగా నిర్మిస్తున్న 7 తహసిల్దార్ కార్యాలయాలు పూర్తి
- వచ్చే ఉగాది నాటికి మంథని సమీకృత కార్యాలయాలను ప్రారంభించాలి
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్-08:-
పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో చేపట్టిన 7 తహసిల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, రాబోయే జనవరి 1,2026 నాటికి



నూతన తహసిల్దార్ కార్యాలయాల ప్రారంభోత్సవం కావాలని అన్నారు.మంథని పట్టణంలో 4.5



కోట్లతో చేపట్టిన సమీకృత కార్యాలయాల సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,డి. ఆర్.డి.ఓ.కాలిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల కార్యకలాపాలను సమీక్షించేందుకు మున్సిపల్ కమిషనర్ మంగళవారం 43 వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలువల శుభ్రతపై పరిశీలన చేపట్టి, ప్రతిరోజూ కాలువల తీస్తున్నారా లేదా ఏ రోజు



ఎక్కడ తీశారు అనేది పరిశీలించారు.పర్యటన సందర్భంగా సంబంధిత ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్నట్లు గుర్తించగా, కార్పొరేటర్ సమక్షంలో సంబంధిత రహదారిని పరిశీలించారు. ఆ రహదారిలో ఏర్పడిన రాంపులపై వెంటనే నోటీసులు జారీ చేయాలని, వారంలోపు వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అదే విధంగా, రహదారి ఇరుకుగా ఉండటానికి కారణమైన ఆక్రమణలను గుర్తించి, అవి తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారిలో ఉన్న డ్రైనేజ్ చిన్నదిగా ఉండటంతో, డ్రైనేజ్ వ్యవస్థను విస్తరించి, పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలు (ఎస్టిమేట్లు) సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అలానే, రోడ్డుపై శిథిలావస్థకు చేరిన రెండు చెట్లను పరిశీలించి, అవి ప్రమాదకరంగా మారుతున్నందున, వాటి శాఖలను తొలగించే చర్యలు తక్షణం చేపట్టాలని సంబంధిత శాఖను ఆదేశించారు.

## స్మశాన వాటికను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :

కాలవొడ్డులోని స్మశాన వాటికను సందర్శించి మున్సిపల్ కమిషనర్ మరమ్మత్తులు చేపట్టినటువంటి గ్యాస్ దహన వేదిక మరియు బట్టి గ్యాస్, బర్నర్స్, ప్యానెల్ బోర్డు,





లని పరిశీలించి అవి ఎలా పనిచేస్తున్నాయి రిపేర్ చేసిన తర్వాత ఎలా ఉన్నాయనేది పరిశీలించి అక్కడ ఇంకా ఏమేమి వసతులు కావాలనేది అక్కడ వారిని అడిగి తెలుసుకుని అట్టి వసతులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

## పౌష్టికరమైన ఆహారంతోనే తల్లిబిడ్డల పరిపూర్ణం సూపర్వైజర్ మహాలక్ష్మి

సత్తుపల్లి ఏప్రియల్8 (ప్రజా జ్యోతి).

పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డల పరిపూర్ణంగా ఉంటారని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి అన్నారు. మంగళవారం పోషణ్ పక్షోత్సవాలు భాగంగా ఏప్రిల్ 8వ తారీకు నుండి 22వ తారీకు వరకు ఈ పక్షోత్సవాలు జరుగుతా యని,మొదటి రోజుగా ఆమె





ఆధ్వర్యంలో అయ్యగారిపేట సెక్టార్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోల్డెన్ డేస్,1000 రోజులు గురించి ఆమె గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు. గర్భిణీ ప్రారంభమైన దగ్గర్నుంచి పుట్టిన బిడ్డ 3,4 నెలలు వచ్చేంతవరకు ఏ విధంగా ఉండాలని,పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డలు పరిపూర్ణంగా సుభిక్షంగా ఉంటారని, తక్కువ ఖర్చుతోటి ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు తీసుకోవాలని, ముఖ్యంగా మునగాకు ఎంత ఉపయోగపడు తుందని ప్రతిరోజు తీసుకున్న ఇబ్బంది లేదని, ఆకుకూరల ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి నెల పిల్లల బరువులు తెలుసు కోవడం,వయసును బట్టి వారికి ఎలాంటి ఆహారం కావాలో తెలియజేశారు. గర్భిణిగా ఉన్న మహిళకు బ్లడ్ పర్సంటేజ్, ఐరన్ టాబ్లెట్లు ఎలా తీసుకోవాలీ, అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగతాయారు, రహీంతున్నీస బేగం,స్వాతి,అరుణ, పామర్రు,చిన్నారులు బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

## ఆర్ డబ్ల్యుఎస్ మండలాధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జారె

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 8, ప్రజా జ్యోతి :

గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి మంచినీళ్లకు అసౌకర్యం కలగకుండా అధికారులు



తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకొని రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. అదేవిధంగా ఇంకా ఎక్కడైనా బోర్లు మోటార్లు అవసరమైనచో ప్రతిపాదనలు అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ సలీం, ఏఈలు సాయికృష్ణ , వరప్రసాద్ ,సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల ఫాసిస్ట్ మతోన్మాద విధానాలను అరికట్టాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రదర్శన.. ధర్నా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మన దేశ కార్మిక వర్గం భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ,రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, విహెచ్పి, బజరంగ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవను రేకెత్తించి, అమాయక హిందూప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని వారు విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు ద్రవ్యాలబలం నిరుద్యోగం ఆహార పదార్థాల తరల పెరుగుదల మరియు అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి సమాధిని కూల్చివేయాలని నినాదాన్ని ఇచ్చిందన్నారు. "బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారు" అనేది వారి నినాదం అని, ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవహారమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ, ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ, ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తుందని ఆయన విమర్శించారు. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ బిజెపి భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో ఒక చోట, మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల, హెూలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు . శ్రమించే ప్రజల కనీసం తక్షణ సమస్యలను కూడా పరిష్కారం చేయగలరు సమర్థత వారికి లేదని, మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక చట్టాలను ప్రవేశపెట్టిందని, కొత్త కార్మిక చట్టాలు కనీస వేతనాలను సకాలంలో వేతనాలు చెల్లింపును సార్వత్రిక చేస్తాయని, అవి కార్మికుల వృత్తి భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయనీ మరియు ఈ సంస్కరణలు మెరుగైన పని వాతావరణం పెద్ద వాతావరణానికి చేస్తాయని మోడీ అన్నారని, కానీ నాలుగు కార్మిక కోడులను తరచి చూస్తే నరేంద్ర మోడీ మాటలుజుమ్లా తప్ప మరోటి కాదని నిర్ధారణకు రావచ్చు అని వారన్నారు. ప్రతి భారతీయుడు కి బ్యాంకు ఖాతాలో 10 లక్షలు జమ హామీ గాల్లో కలిసిపోయిందని వారు విమర్శించారు. వ్యవసాయ రంగంలో కూడా మోడీ పాలన యొక్క అనే ప్రయత్నాలు భారత వ్యవసాయాన్ని కార్పొరేట్ కర్ణ చేయడానికేనని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్రం బిల్లు, మూడు వ్యవసాయ చట్టాలకు కార్బన్ కాపీయని వారు విమర్శించారు. తిరస్కరించబడిన కాంట్రాక్టు వ్యవసాయ ఆలోచన తిరిగి ప్రవేశ పెట్టడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని, 23 వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మరియు ధర గురించి ఒక ప్రస్తావన కూడా లేదనే విషయాన్ని గమనించాలని ప్రధానమంత్రి మోడీ క్రమం తప్పకుండా ఎం ఎస్ పి థా, హాయ్ ఔర్ రహే గా అని చెబుతూనే ఉన్నారని వారు అని వారన్నారు. మార్కెట్ యార్డులు రాష్ట్ర మార్కెట్ యార్డులు గ్రామీణ హక్కులను పూర్తిగా రద్దు చేయడానికి వ్యవసాయలోని ప్రతి విభాగంలో విదేశీ దేశీ కార్పొరేట్ ఏర్పాటుకు తలుపులు బార్ల తెరవడం మాత్రమేనని వారు విమర్శించారు. మోడీ పాలన సర్వయాత్ర దాడి కార్మిక వర్గం మరియు రైతులకే పరిమితం కాలేదని విద్యపై కూడా దాడి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి చర్చ లేకుండా విద్యారంగం ఫలితాల భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు లేకుండా మరియు పార్లమెంటులో కూడా సమగ్ర చర్చ లేకుండా మోడీ పాలన కొత్త విద్యా విధానం 2020ని ప్రవేశపెట్టిందని మార్కెటింగ్ పాలసీలో ఎంఎస్పీ లాగానే ఇందులో కూడా లౌ




కికవాదం మరియు సమాఖ్య వాదం అనే పదాలు స్పష్టంగా లేవని కొత్త విద్యా విధానం రైల్వే 2020సారాంశం మతతత్వం ప్రైవేటీ కరణ మరియు కేంద్రీకరణ అని వారు విమర్శించారు. ఈ విధానం సామాజిక న్యాయానికి విరోధమని, మెజారిటీ ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ విధానం లేదని హిందుత్వ రాష్ట్రాన్ని నిర్మించిన ఏకాక లక్ష్యంతో రూపొందించబడిందని వారి విమర్శించారు. అందువలన మోడీ పాలన పూర్తిగా ధ్రువీ వీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజలపై ముఖ్యంగా కార్మిక వర్గం మరియు రైతులపై క్రమబద్ధంగా దాడి చేస్తుందని వారు విమర్శించారు

నాలుగు కార్మిక లేబర్కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు,కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమాక్యవాదం, లౌకికవాదం,ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదార వాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మత మరియు భాషా మైనారిటీలు అందరికీ హిందుత్వ ఆశిస్తూ, హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే అణిచివేతకు, దోపిడీ గురవుతున్న అన్ని వర్గాల తరగతుల ప్రజానీకం,మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య, జీరామయ్య ఆవుల అశోక్,కే అర్జున్ రావు,బందెల వెంకయ్య, ఏ వెంకన్న, మలీదు నాగేశ్వరరావు, బి లాజర్, తిమ్మిడి హనుమంతరావు, ఎస్ కే లాల్మియా, కే శ్రీనివాస్, సిహెచ్ శిరోమణి,టీ ఝాన్సీ, ఆవుల మంగతాయి, ఎన్ ఆజాద్, పి శోభ, కుర్ర వెంకన్న, రెంటాల యాదగిరి, వి వెంకటేష్, టీ లక్ష్మణ్, ఎన్వి రాకేష్, కంకణాల శ్రీనివాస్, వీర్ల వెంకట అప్పారావు, త డకమళ్ళ సీతారాములు ,మాల్యాద్రి, బి యాదగిరి,రెంటాల రాందాస్, గుణగంటి వీరబాబు, కూరాకుల నరసయ్య, పుచ్చకాయల శ్రీనివాసరావు, మోదు గు లాలమ్మ, లక్ష్మీబాయమ్మ, సుజాత, వినోద,సత్తార్ ముళ్లగిరి రామనాథం, లెనిన్, గోసుపుల్లయ్య, గుడుచుట్టు మాధవరావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద విధానాలను అరికట్టాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా

సత్తుపల్లి (ప్రజా జ్యోతి):

ఆర్ఎస్ఎస్ బిజెపిల ఆశిస్తూ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మి హక్కులను కాలు రాస్తున్న ప్రభుత్వ తీరు మారాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కార్యా లయం ముందు ధర్నా చేసి వినతి పత్రిక ఇవ్వటం జరిగిందనీ,ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంట శ్రీను, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, మన దేశ కార్మిక వర్గం భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ,రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, విహెచ్పి, బజరంగ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవను రేకెత్తించి, అమాయక హిందూప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు ద్రవ్యాలబలం నిరుద్యోగం ఆహార పదార్థాల తరల పెరుగుదల మరియు అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించ డానికి సమాధిని కూల్చివేయాలని,నినాదాన్ని ఇచ్చిందన్నారు. బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారు అనేది వారి నినాదం అని, ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవహా రమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ, ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ, ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తుందని ఆయన విమర్శించారు.

ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్,బిజెపి భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో ఒక చోట, మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల, హెూలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా




అ మలు చేస్తుందని ఆయన విమర్శించారు . నాలుగు కార్మిక లేబర్ కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు,కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమాక్యవాదం, లౌకికవాదం,ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదార వాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మత మరియు భాషా మైనారిటీలు అందరికీ హిందుత్వ ఆశిస్తూ, హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే అణిచివేతకు, దోపిడీ గురవుతున్న అన్ని వర్గాల తరగతుల ప్రజానీకం, మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొరస వెంకటేష్ , దుంప రాఘవులు, సున్నం కృష్ణ, సున్నం రాజారావు, కందిమల్ల నాగప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష కార్యద ర్శులు వెంకట నరసమ్మ, జే పరిమళ నాయకులు దేవి నెక్కొండలి అలివేలు, భద్రమ్మ, ఆదం సాహెబ్ , సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలను విజయవంతం చేయండి

### జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :

రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లాస్థాయి ఎంపిక భద్రాచలం సిటీస్టైల్ జిమ్ నందు నేడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలియజేశారు. రామంతపూర్ లో ఏప్రిల్ 18,19



తేదీలలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, మే నెలలో 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి ఎంపిక పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీస్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహించనున్నందున జిల్లాలోని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్, పురుషులు, మహిళలకు, అన్ని కేటగిరీలలో పోటీలు నిర్వహించబడునని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ కొరకు ఒరిజినల్ ఆధార్ కార్డును తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , ఎడారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయమని కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రతి కుటుంబానికి ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.







ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇల్లందు పట్టణంలో 34, మండలంలో 73 చెక్కుల ద్వారా రూ. 34.25 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్ళపల్లి అనసూయ, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ యంపిపి మండల రాము, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ యంపిటీసిలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, నాయకులు అరేం కిరణ్, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎస్ఐలో స్త్రీల మైత్రి ఉపవాస కూడిక

### ముఖ్యఅతిథిగా హాజరైన డోర్నకల్ బిషప్ పద్మారావు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :

స్థానిక సీఎస్ఐ చర్చి నందు మంగళవారం స్త్రీల మైత్రి ఒక్కరోజు ఉపవాస కూడిక డోర్నకల్ అధ్యక్ష మండల బిషప్ కోడి రెక్కల పద్మారావు, స్త్రీల మైత్రి అధ్యక్షురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం క్రైస్తవ ఉపవాస దినాలు జరుగుతున్నాయని, ఇది ఆత్మీయ ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతా




ఏసుక్రీస్తు బోధలను అనుసరించాలని, ఆయన చూపిన ఉపవాస మార్గాన్ని పాటించాలని, సమాజంలో శాంతి సమాధానాలతో మెలగాలని, ఎదుగుదల కొరకు ప్రార్థన చేయాలని సూచించారు. ఈ సృష్టిలో స్త్రీ ప్రాధాన్యత చాలా గొప్పదని, బైబిల్లో ఎంతోమంది మహిళలు మాదిరి కరంగా జీవించారని చెప్పారు. స్త్రీలు చేసే ఉపవాస ప్రార్థన దేవుడు అంగీకరించి కోరికలు తీరుస్తారని అన్నారు. బైబిల్ ప్రకారం ఉపవాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఈ 40 దినాల ఉపవాస కార్యక్రమంలో అందరి కుటుంబాలు, జీవితాలు ఆశీర్వాదకరంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష మండల కార్యదర్శి విశ్వం, స్త్రీల మైత్రి కార్యదర్శి జ్యోతి, కోశాధికారి ప్రభాకర్, దుమ్ముగూడెం గ్రూప్ చైర్మన్ కే టి విజయ్ కుమార్, కార్యదర్శి రితీష్ రెడ్డి, పాస్ట్ రేట్ కోశాధికారి వై ప్రసాద్ రావు, కమిటీ సభ్యులు రవి కిషోర్, రాజు, జ్యోతి, స్వర్ణకుమారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రుద్రంపూరుకు ఎమ్మెల్యే కూనంనేని

### శేషగిరిరావు, బందెల నర్సయ్య విగ్రహాలను ఆవిష్కరించనున్న సిపిఐ రాష్ట్ర నేత

కొత్తగూడెం , ఏప్రిల్ 8, ప్రజాజ్యోతి :

చుంచుపల్లి మండలం, రుద్రంపూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఐ మాజీ నేతల విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించనున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు దేవూరి శేషగిరి రావు విగ్రహాన్ని దశాబ్దాల క్రితం రుద్రంపూర్ ఏరియాలో ఆవిష్కరించుకోగా దాని స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ





మాజీ నాయకులు రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. అయన విగ్రహాన్ని రుద్రంపూర్లో ఏర్పాటు చేశారు. దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహాన్ని కూనంనేని ఆవిష్కరించనున్నారు. కూనంనేనితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు సిపిఐ, ఏఐటీయూసీ, సి హెచ్ పి ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులను కోరారు.

## వికలాంగులకు స్కూటీలు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 8, (ప్రజా జ్యోతి):
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా స్కూటీలు అందజేశారు. తెలం గాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షు రాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల





క విత జన్మదినాన్ని పురస్కరిం చుకుని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగ మయ్యారు. ఈ సందర్భంగా జన్మదిన సందర్భంగా మంచి కార్యక్రమంలో భాగస్వామి కావాలనే ఆలోచనతో తన వంతుగా వికలాంగులకు రెండు స్కూటీలను అందజేశా రు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలను అందరూ గిఫ్ట్ ఎ స్మైల్ లో జరుపుకోవాలని ఆ యన పిలుపునిచ్చారు.

## చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

### బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్

బోథ్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి):
బోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం శాసనసభ్యులు అనిల్ జాదవ్ కార్యకర్తలతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రాజతోత్సవ సభ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే సభ కు గులాబీ దండుగా కదిలి సభను





విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ ఆదేశాలతో అన్ని కార్యక్రమాల్లో బోథ్ నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయకత్వం అభినందించారని తెలిపారు. ఈనెల 27వ తేదీన అందరూ కార్యకర్తలు వరంగల్ కి పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదు అని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లలను తమిళనాడు అసెంబ్లీ.. గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు– తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

## పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా– ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు.

# జోరుగా దందా..

## టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఇటుక బట్టీల దందా

- పర్యావరణానికి పొంచి ఉన్న పెను ప్రమాదం
- టైగర్ జోన్ రేంజ్ కార్యాలయం కేంద్రంలోని ఈ దందా
- మౌనం వహిస్తున్న అటవీ శాఖ అధికారులు



**ఆదిలాబాద్ జిల్లాలోని పచ్చని అడవుల్లో ఇటుక దందా జోరు గా సాగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు అడవులను కాపా డడం కోసం కోట్లాది రూపాయ లు వెచ్చిస్తూ అడవుల రక్షణ తో పాటు అభివృద్ధి కి అనేక రకాల ఆంక్షలు విధిస్తూ ప్రయ త్నాలు చేస్తుంటే ఆ అటవీశాఖ అధికారులు కంచె చేను మేసే అన్న చందంలా వ్యవహరించ డం వల్ల అడవుల అభివృద్ధి ఏమోగానీ కనీసం వాటి రక్షణ కూడా ఒక ప్రశ్నార్థకంగా మారు తుంది. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో అనేక అభి వృద్ధి కార్యక్రమాలుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేప డుతున్నాయి. అడవుల్లో అడ వి జంతువుల తో పాటు చెట్ల ను కాపాడడం కోసం అనేక ప్ర యత్నాలు చేస్తున్నాయి. అయి నప్పటికీ అటవీశాఖ అధికారు ల నిర్లక్ష్యం, అవినీతి, అక్రమా ల వల్ల అడవుల రక్షణ కరువ వుతోంది. అందులో నివసించే జంతువులకు కూడా రక్షణ లే కుండా పోతోంది. కేవలం అట వీశాఖ అధికారులు అటవీ ప్రాంతం గుండా వెళ్లే రోడ్లను మాత్రం నిర్మాణాలు చేపట్ట కుం డా అడ్డుకుంటున్నారు. కానీ ఈ అడవుల గుండా తరలి పో తున్న వనరులను అంతగా కా పాడ లేక పోతున్నారు. అడవి లోని ఇసుకను, కలపను, మట్టి ని తరలించుకు పోతున్నా ప ట్టించు కోలేక పోతున్నారు. ఈ వనరులు అటవీ శాఖ అధికా రుల జేబులు నింపుతున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. ము ఖ్యంగా టైగర్ జోన్ అడవి ప్రాం తాల్లో ఎలాంటి ప్రభుత్వ, అభి వృద్ధి వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదు. ఆ అడవి లోని వనరులను ఏమాత్రం తాకవ ద్దు. కేవలం అడవుల సంరక్ష ణతో పాటు వాటి అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి కార్య క్రమాలు మాత్రమే చేపట్టాల్సి ఉంటుంది. అయితే అటవీ శా ఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరువల్ల టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో అనేక ప్రభుత్వ అ భివృద్ధి నిరోధక కార్యకలా పా లు కొనసాగడం, అడవుల రక్ష ణ ఒక ప్రశ్నార్థికంగానే మిగిలి పోతుంది.**

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 8, ( ప్రజాజ్యోతి ):
అడవుల గుండా జ రిగే రోడ్ల నిర్మాణాలను అటవీ శాఖ అధికారులు పూర్తిగా అ డ్డు కుంటున్నారు. అడవుల్లో అనేక మంది గిరిజనులు ఏళ్ల కాలం నుంచి నివాసాలు ఏ ర్పాటు చేసుకొని నిర్వాహకులు అడవిలో నుంచి మట్టిని తవ్వుతూ తీసుకువ స్తూ మైదాన ప్రాంతాలలో సిరి చెల్మ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చే సుకొని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. అంతేకాదు ఈ అ టవీ ప్రాంతంలో అనేక పచ్చని చెట్లను సైతం అటవీ శా ఖ అధికారులు దాట వేస్తున్నా రు. టైగర్ జోన్ అటవీ ప్రాంతం లో రెవెన్యూ భూముల్లో కానీ అటవీ భూముల్లో కాని అడవి జంతువులకు, అడవికి ఎలాం టి నష్టం, హాని వాటిల్లే కార్య క్ర మాలు చేపట్టకూడదనే నిబంధనను తుంగలో తొక్కు తు న్నారు. ప్రభుత్వ ఆదేశాలను సైతం బేకాతరు చేస్తున్నారు. టైగర్ జోన్ అటవీ ప్రాంతం లో ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి అడవులను అంతం చేస్తున్నా రు. ఇటుక బట్టీల ముసుగులో పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తు న్నారు. ముఖ్యంగా టైగర్ జోన్ అటవీ ప్రాంతం కేంద్రంగా ఈ ఇటుక వ్యాపారం జోరుగా సా గుతోంది. ఇటీవల టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో నివ శిస్తున్న అనేక మంది గిరిజనులు ప్రభు త్వ పెద్దలను కలిసి రోడ్లు మం జూరు చేపించుకుంటే వాటి ని ర్మాణ పనులను



నివశిస్తున్నా రు. కనీసం వారి నివాస ప్రాం తాలకు కూడా రోడ్డు సౌకర్యా న్ని కల్పించకుండా అడ్డు కుం టున్నారు. కనీసం తమకు ఉన్న వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేసుకోవడానికి త్రీ ఫేస్ కరెంటు ను కూడా పొం దలేకుండా అడ్డు పడు తున్నా రు. అయితే ఈ అడవుల్లో నుండి కొందరు అక్రమార్కులు వనరులు మట్టి, ఇసుక, కలప పెద్ద ఎత్తున తరలిస్తున్నా చూ సి చూడనట్లు వ్యవ హరిస్తు న్నారు. అంతేకాదు ఈ మధ్య కాలంలో టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు వెలుస్తున్నాయి. అది ఎక్కడో మారుమూల ప్రాంతం లో అనుకుంటే పొరపాటే. సా క్షాత్తు టైగర్ జోన్ రేంజి హెడ్ క్వార్టర్ లోనే ఈ ఇటుక బట్టీలు వెలుగడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది. ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ టైగర్ జోన్ రేంజ్ కేం ద్రంలో అనేక ఇటుక బట్టీలు వె లిసాయి. ఇవి పర్యా వరణాని కి పెద్ద ముప్పును తెచ్చి పెడు తున్నాయి. ఈ ఇటు కబట్టీల కొల్ల గొడుతు న్నారు. అనేక చోట్ల అటవీ ప్రాంతంలోని మైదానాలను బొందల గడ్డలుగా మారుస్తు న్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల పెద్ద ఎత్తున అడవిలో నివ సిం చే జీవకోటికి పెను ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అటువైపు దృష్టి సారించలేక పోతున్నారు. ఇ టుక బట్టీల వేడిమి కి తట్టుకో లేక అనేక అటవీజంతువులు, పక్షులు మృత్యు వాత పడు తున్నాయి. ఈ వేడిమికి నీటి వనరులు పాతాళ లోకంలోకి వెళ్లి పోతున్నాయి. అంతేకాదు అవి మేత మేయడం కోసం, నీ ళ్లు తాగడం కోసం చెరువులు, కుంటల వైపు రాలేక పోతు న్నాయి. చెరువులను, కుంట లను అనుకొని ఈ ఇటుక బట్టీ లను వ్యాపారులు ఏర్పాటు చేశారు. బహి రంగంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యాపా రం చేస్తున్నా అటవీశాఖ అధి కారులు అటువైపు కన్నెత్తి చూ డకపోవడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది. రెవెన్యూ భూము ల్లో ఏ ర్పాటు చేసుకున్నామని అం టూ నిర్వాహకులు,



అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నా రు. మరి ఇదే అడవుల్లో పెద్ద మొత్తంలో ఇటుక బట్టీలు ఏ ర్పాటు చేస్తే ఎందుకు అడ్డు కోవడం లేదనే ప్రశ్నలు ప్రతి ఒ క్కరిలో ఉత్పన్న మవుతున్నా యి. ఇటుక బట్టీల వల్ల జేబు లు నిండుతున్నాయని, కానీ రోడ్ల నిర్మాణాల వల్ల ఏ ఒక్క జేబు నిండడం లేదని, అందు కని రోడ్లను అడ్డుకుంటు న్నా రనే ఆరోపణలు పెద్ద ఎత్తున గుప్పుమంటున్నాయి. ఇకనైనా అటవీ శాఖకు చెందిన ప్ర భుత్వ పెద్దలు స్పందించి ఈ టై గర్ జోన్ అటవీ ప్రాంతంలో వి చ్చలవిడిగా వెలుస్తున్న ఇటుక బట్టీలను అరికట్టి, అడవుల సంరక్షణకు పాటుపడాలని ప్ర జలు



కోరుతున్నారు.

### బుగ్గి పాలవుతున్న బాల్యం



ఈ ఇటుక బట్టీల వ్యాపారులు చిన్న పిల్లలతో కూడా పనులు చేయించుకుంటున్నారు. మహారాష్ట్ర గుజరాత్ బీహార్ తదితర ప్రాంతాల నుంచి కూ లీలను ఈ ప్రాంతానికి తెచ్చి ఇ టుక బట్టీలలో పనులు చే యించుకుంటున్నారు. బాల కార్మికుల నివారణ కోసం ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పని చేస్తున్నప్పటికీ అవి కూడా ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. బాలలతో పని చేస్తే కఠినమైన చర్యలు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం అధికారులు కానీ ప్రజా ప్రతి ని ధులు గాని పట్టించు కోలేక పో తున్నారు. మండు టెండలో బాల కార్మికులతో ఇటుక బట్టీ లో ఇటుకల తయారీలో పను లు చేయించుకుంటున్నారు. వ్యాపారులు కార్మికులకు సరియైన వసతులు ఏమాత్రం కల్పించకుండా కనీసం బాల కార్మికుల నిషేధిత చట్టాన్ని కూ డా ఏమాత్రం పట్టించు కో కుం డా బహిరంగంగా బాలలను కార్మికులు గా చేర్చుకుని వ్యా పారం నిర్వహిస్తున్నారు. అనేక మంది బాలల బతుకులు ఈ ఇటుక బట్టీలలో బుగ్గి అవు తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అని గొప్పలు చెప్పు కుం టూ ఉపన్యాసాలు ఇస్తు న్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా పట్టిం చుకోకపోవడం శోచనీయం. ఇకనైనా జిల్లా ఉన్నతాధి కారు లు ఈ ఇటుక బట్టీల వ్యాపా రంపై ప్రత్యేక నిగా దృష్టి సా రించి అక్రమ ఇటుక బట్టిల వ్యాపారం నిరోధించాలని బాల కార్మిక వ్యవస్థను పూర్తి అరిక ట్టాలని, కార్మిక వ్యవస్థ నుంచి బాలలకు విముక్తి కల్పించాల ని ప్రజలు కోరుతున్నారు.

## ఐకెపిలలో కానరాని కొనుగోళ్లు

- మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- కనిపించని సంబంధిత అధికారులు, కాంటాలు
- ఇకనైనా కొనుగోల కేంద్రాలు ప్రారంభించక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం
- అఖిలపక్ష నాయకులు, రైతు సంఘాల నాయకుల హెచ్చరిక

కోదాడ టౌన్, ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి):
కోదాడఆరు కాలం కష్టపడి పంట పండించిన రైతు తన పండిన పంటను అమ్ముకోవడానికి కంటతడి పెడుతున్నాడనని.



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలో గల తమ్మర బండపాలెం వద్ద కోదాడ టు ఖమ్మం జాతీయ రహదారిపై అఖిలపక్ష సంఘాల నాయకులు రైతు సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం సంబంధిత అధికారులు మొక్కుబడిగా టెంటు వేసి రిబ్బన్ కట్ చేసి వెళ్ళినారు తప్ప ఇంతవరకు కాంటాలు ఏర్పాటు చేయడంలో రైతులకు బస్తాలు ఇవ్వడంలో మొండి వైఖరి వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పార్టీ అధికారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యం లేదు,రైతే దేవుడు,రైతే వెన్నెముకని ప్రకాల్పుగాలు పలికిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినాక రైతు పండించిన పంటను కొనడంలో మాత్రం చవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నారుమడి వేసిన నాటినుండి పొలం కోతకు వచ్చేవరకు ఎంత పెట్టుబడి అయిన వెనకాడకుండా నవ్వుతూ పెట్టుబడి పెట్టి పంటను పండిస్తాడు చివరికి పండిన పంటను అమ్ముకునే సమయంలో రైతుకు కన్నీరే మిగులుతున్నది తప్ప రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించట్లేదు అని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బస్తాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం అనంతగిరి ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తాన హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాదు,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,మల్లెబోయిన వెంకటేష్ బాబు,సామినేని సుబ్బారావు,సామినేని నాగేశ్వరరావు,కనగాల కోటి,అలవాల గురవయ్య,కనకాల శేషగిరి,వంగూరి ఏసుపాదం,బొమ్మకంటి లక్ష్మీనర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పను కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు. రైతులు నిలదీయడంతో త్వరలోనే డబ్బులు ఖాతాలో జమ చేస్తానని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తుండడంతో ఆందోళనకు గురైన ఖాతాదారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగి కిరణ్ ను అధికారులు సస్పెండ్ చేశారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి..



ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్–ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటు–ంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్–రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు– మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్–రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు– అందుబాటు–లో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట – సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు– మంత్రి వివరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967